





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం 22, జూలై, 2025




# వర్షాలకు గుంతలమయంగా వైరా మధిర ప్రధాన రహదారి

- పాలడుగు బస్టాండ్ రహదారిపై కదలని నీరు
- రహదారికి ఇరువైపులా ప్రమాదకరంగా ఎండిన భారీ వృక్షాలు

వైరాటౌన్(సూర్య న్యూస్) : వర్షాలకు వైరా మధిర ప్రధాన రహదారి అడుగడుగునా గుంతల మయంగా మారింది. ముఖ్యంగా తాటిపూడి, రెబ్బవరం, గొల్లపూడి గ్రామాల్లో రోడ్డు మొత్తం పూర్తిగా ధ్వంసమయింది. దాదాపు రెండు,మూడు అడుగుల లోతులో గుంటలు ఏర్పడ్డాయి.ఈ రహదారిలో నిత్యం వందలాది లారీలు, కార్లు,బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనదారులు రాకపోకలు కొనసాగిస్తున్నారు. కార్లు ఆటోలు గుంతల్లో గుద్దుకొని దెబ్బతింటున్నాయి. కనీసం వీటికి తాత్కాలిక మరమ్మతులు చేయకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. ఇకపోతే పాలడుగు బస్టాండ్ ప్రాంతం ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రధాని రహదారిపై నుంచి నీరు దిగువకు వెళ్లడానికి మార్గం లేకపోవడంతో రాదారికి ఇరువైపులా నీటి గుంతలు ఏర్పడి ప్రయాణికులు రోడ్డు ప్రక్కన నిలబడలేక పోతున్నారు.

2 లో..



# ప్రజాక్షేత్రంలో ఉండే పార్టీ సిపిఐనే

- పార్టీ శ్రేణులు భాద్యతాయుతంగా పనిచేయాలి
- సమస్యల పరిస్కారమే సిపిఐ అజెండా
- ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం
- కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- కూనంనేని సమక్షంలో నాగారం మాజీ ఎంపీటీసీ బాధవత్ విజయరావు సిపిఐలో చేరిక

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) - కొత్తగూడెం సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్లో పాల్వంచ మండలం నాగారం. బొజ్జ తండాకి చెందిన మాజీ ఎంపిటిసి బాదావత్ విజయరావు కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సమక్షంలో సోమవారం సిపిఐలో చేరారు. వీరికి పార్టీకండివా కప్పి ప్రాధమిక సభ్యత్వాన్ని నాయకులు అందజేశారు.



# మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ట్రయల్ రన్ ఈ నెల 24 న నిర్వహించాలి

- మంత్రి తుమ్మల

7లో

- నేషనల్ హైవే ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు మార్పు చేయాలి
- వెలుగుమట్ల అర్బన్ పార్కు లో సాగునీటి పైప్ లైన్ వేయాలి
- ఖమ్మం నగరంలో రహదారుల విస్తరణ చేపట్టాలి
- ఇళ్ళు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి



# అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నాం..

- రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డుల పంపిణీ
- సన్న బియ్యం దేశంలోనే ఒక రికార్డు
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

7లో



పేదలకు ఆర్థికభరోసా అందించడమే

# సీఎంఆర్ఎఫ్ ఉద్దేశం

రూ.27లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

2లో



2లో

ఖమ్మం లయన్స్ క్లబ్ సేవలకు

# అవార్డులు పంట

మరింత బాధ్యతను పెంచింది ఈ అవార్డులు
ప్రముఖ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్

ఖమ్మం వైద్య విభాగం సూర్య : ఖమ్మం లయన్స్ క్లబ్ 2024 -25 సంవత్సరం గాను 15,60,000 లతో అనేకమంది నిరుపేదలకు అభాగ్యులకు సేవలందించింది గాను, మరీ ముఖ్యంగా ఏడు లక్షల 50 వేల తో ఖమ్మం లోని మున్నేరు వరద బాధితులకు వివిధ రకాల సహాయ సహకారాలను అందించడం తో పాటు అనేక సేవా కార్యక్రమా లను ఖమ్మం లయన్స్ క్లబ్ నిర్వహించినందుకు లయన్ డిస్టిక్ 320- ఇ గవర్నర్ అయిన లయన్ యానాల ప్రభాకర్ రెడ్డి వివిధ సేవా కార్యక్రమాలకు అవార్డులు ప్రధానం చేయడం జరిగింది.

# వర్షాలకు గుంతలమయంగా వైరా మధిర ప్రధాన రహదారి

మొదటి పేజీ తరువాయి

బాటసారులకు తీవ్ర ఇబ్బందులు సృష్టిస్తున్నాయి.అధికారులు రహదారికి ఇరువైపులా ఏర్పడిన నీటి గుంతలను పూడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. రెబ్బవరం నుంచి పాలడుగు వరకు రహదారి ఇరువైపులా ప్రమాదకరంగా వాలిపోయిన, ఎండిపోయి కూలిపోయే దశలో భారీ వృక్షాలు దర్శనమిస్తున్నాయి.వాహన చోదకులపై ఎండిన కొమ్మలు విరిగిపడుతున్నాయి. అధికారులు స్పందించి ఎండిపోయిన వాలిపోయిన చెట్లను తొలగించుకుంటే కూలి ప్రమాదాలు జరిగే ముప్పు ఉందని ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని వాహన చోదకులు కోరుతున్నారు.

# ఖమ్మం లయన్స్ క్లబ్ సేవలకు అవార్డులు పంట

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం లయన్స్ క్లబ్ సేవలో ఎంతో ఆదర్శప్రాయం రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలనీ కోరారు, ప్రముఖ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్ కు రెండవ ఉత్తమ లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా మరియు మొదటి ఉత్తమ కార్యదర్శిగా లయన్ గెల్ల శ్రీరామ్ మరియు క్లబ్బు మొత్తానికి గాను మొదటి ఉత్తమ లయన్స్ క్లబ్ గాను గుర్తించడం జరుగుతుంది ఈ సందర్భంగా డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మం లయన్స్ క్లబ్ అనేది అనునిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంటుందని ప్రతి పేద మధ్య తరగతి ఏ ఆపద వచ్చినా లయన్స్ క్లబ్ తలుపు తట్టాలని కోరారు అంతేకాదు అనుకోని విపత్తులలో లైన్స్ క్లబ్ సేవ కార్యక్రమాలు ముందుంటాయని తెలిపారు ఈ లైన్స్ క్లబ్ కు ఇన్ని అవార్డులు రావడంకు డీ పి సి రావు మరియు కొంకి మల్ల విశ్వేశ్వర్ రావు ఎంతగానో కృషి చేశారని తెలిపారు

# యుపిఎస్‌సి దశలవారి పోరాటాన్ని జయప్రదం చేయండి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలో యూపీ ఎస్ సి దశలవారి పోరాటాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ ఉపాధ్యాయులను కోరారు. టేకులపల్లి లో సోమవారం విలేకరులతో మాట్లాడారు .తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్ సి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని, పిఆర్ సి నివేదికను వెలువరించి, వెంటనే పిఆర్ సి ప్రకటించాలని, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ ప్రకటించాలని ,అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు ప్రకటించాలని, గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో పండిట్, పిఈటి పోస్టులను అప్ గ్రేడ్ చేయాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలో రెగ్యులర్ పోస్టులు మంజూరు చేయాలని, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు ,పాత పెన్షన్ వర్తింప చేయాలని, జీవో నెంబర్ 25ను సవరించాలని, ప్రతి ప్రైమరీ పాఠశాలలో ఇద్దరు టీచర్లు, 40 మంది పిల్లలు దాటితే, ఐదు గురు టీచర్లు ఉండేలాగా, పాఠశాలలను బలోపేతం చేయాలని, పెండింగ్లో ఉన్న ఐదు డిఏ లలో కనీసం రెండు ఇవ్వాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ సిపిఎస్ రద్దుచేసి, పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలల టైం టేబుల్ మార్చాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం ఇవ్వాలని, బేసిక్ పే ప్రకటించాలని, మోడల్ స్కూల్ టీచర్ 010 హెడ్ కింద జీతాలు ఇవ్వాలని, కుల గణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ ఇవ్వాలనే తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దశల వారి పోరాటానికి పిలుపు నిచ్చారు.మొదటి దశగా ఈనెల 23, 24 తేదీలలో మండల కేంద్రాలలో,రెండవ దశలో ఆగష్టు 1న సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా, మూడవ దశలో భాగంగా ఆగష్టు 23న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ మూడు దశల పోరాటంలో జిల్లాలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ మిత్రులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, మన సమస్యలకు పరిష్కారం సాధించుకోవడానికి అందరూ కలిసి రావాలని పిలుపు నిచ్చారు.

# ప్రజాక్షేత్రంలో ఉండే పార్టీ సిపిఐనే

మొదటి పేజీ తరువాయి

అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవలందించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని, సిపిఐ సేవలను గుర్తించి ఇటీవల వందలాదిమంది వివిధ పార్టీల నుంచి సిపిఐలో చేరారని, వారి నమ్మకానికి అనుగుణంగా సమస్యల పరిష్కారంకోసం కృషిచేస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఐ ఏకైక అజెండా అని అందుకోసం ఎలాంటి త్యాగానికైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. తనను నమ్మి అత్యధిక ఓటు వేసి గెలిపించిన ప్రజలు ఆశించిన అభివృద్ధి సహకారం చేయటమే తన లక్ష్యమని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా నిలిపేందుకు ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాట్లు, మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిగడపకు చేర్చడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపేందుకు అడుగులు వేస్తున్నామని, నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, బస్తీల్లో పక్క రహదారులు, డ్రైనేజి నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. వివిధ పథకాలు, గ్రాంట్ల ద్వారా ఇప్పటికే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, మరికొన్ని పనులకు సంబంధించి నిధుల మంజూరికోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. మారుమూల గ్రామాలు, గిరిజన గుంపులును మరింత అభివృద్ధి చేసి చూపెడతానని, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎస్ కే సాబీర్ పాషా, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసు మిల్లి సాయిబాబు మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి గుండాల నాగరాజు నాయకులు మన్నెం వెంకన్న, , శనగారపు శ్రీనివాసరావు, బానోత్ రంజిత్, బాణాత్ రవి, చంచలపురి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డీఎస్పీ చంద్రబాను





**ఇల్లందు, సూర్య(మేజర్‌న్యూస్)–** నేటి రోజుల్లో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇల్లందు డిఎస్పి చంద్రబాను సూచించారు. సోమవారం స్థానిక 21 ఫీట్ ఏరియాలో నిర్వహించిన కార్డెన్ సెర్చ్‌లో ఆయన మాట్లాడారు. మత్తు పదార్థాల మూలంగా యువత పెడమార్గాన్ని అవలంబిస్తుందని, కాబట్టి ఇల్లందు డివిజన్లో ఎక్కడైనా గంజాయి మత్తు పదార్థాలు వాడిన లేదా విక్రయించిన వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను తాము గోప్యంగా ఉంచుతామని ఆయన అన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశానుసారం కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ వాహనాలకు సంబంధించిన పేపర్లు కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించడం కూడా చాలా ముఖ్యమని, ఇటీవల కాలంలో హెల్మెట్ ధరించని వారు ప్రమాదాల్లో మృతి చెందిన విషయం అందరికీ తెలుసునని ఆయన అన్నారు. అదేవిధంగా అపరిచిత వ్యక్తులు ఎవరైనా గ్రామాల్లో తిరిగినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ గార్డెన్ సెర్చ్‌లో కాగితాలు లేని కొన్ని వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుండాల సీఐ రవీందర్, ఇల్లందు ఎస్సై లు శ్రీనివాసరెడ్డి, ఎస్సై నాగుల్ మీరా, హసీనా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు ఆర్థికభరోసా అందించడమే సీఎంఆర్‌ఎఫ్ ఉద్దేశం



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** ఆనారోగ్యానికి గురైన నిరుపేదల ఆరోగ్యం కొరకు వారికి వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థికభరోసా అందించడమే సీఎంఆర్ఎఫ్ ఉద్దేశమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 85మంది లబ్ధిదారులకు మంజూరు అయిన రూ. 27లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారినపడుతున్నవారికి వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం అందించడంలో ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందనీ నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఆశాజ్యోతిగా నిలుస్తుందని వివరించారు. చెక్కు తీసుకున్న లబ్ధిదారులు బ్యాంకుల్లో వేసుకోవాలని సూచించారు. ప్రజలు ఏరికోరి తెచ్చుకున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి ఏడాదిన్నర పూర్తి కావస్తుందని ఈ ఏడాదిన్నర కాలంలో మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రైతుభరోసా, సన్నాలకు బోనస్, రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్నబియ్యం ఇందిరమ్మ ఇల్లులు ఇలా అనేక సంక్షేమ పథకాలను అతితక్కువ వ్యవధిలోనే అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గతప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే సంక్షేమ పథకాలు ప్రజల దరిచేరడంలో కాస్త ఆలస్యం అవుతుందనీ ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేవారికి ప్రజలు ఆశీస్సులు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్ పులిసైదులు, మాజీ వైస్ఎంపీపీ మండలరాము, మడుగు సాంబమూర్తి, బొల్లా సూర్యం, చిల్లా శ్రీనివాస్, పట్టణ, మండల నాయకులు, ఇందిరమ్మ కమిటీసభ్యులు, యూత్, మహిళా కాంగ్రెస్, ఐఎన్టియుసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల అమలు కోసం నిరంతరం శ్రమిస్తున్న ఖర్గే

## రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల అమలు కోసం నిరంతరం శ్రమిస్తూ గాంధీ, నెహ్రూ కుటుంబానికి విధేయుడుగా ఉంటున్న మహోన్నతవ్యక్తి ఖర్గే అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.అఖిల భారత కాంగ్రెస్ (ఏఐసిసి) అధ్యక్షులు, మాజీ కేంద్ర మంత్రి మల్లిఖార్జున ఖర్గే జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం పాల్వంచ అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో బర్త్డే కేక్ ను కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తొమ్మిదిసార్లు కర్ణాటక శాసనసభ్యునిగా, కేంద్ర కార్మిక, రైల్వే మంత్రిగా, లోక్ సభలో పార్లమెంటరీ పార్టీ నాయకునిగా, అనేక పదవులను చేపట్టారన్నారు. ఖర్గే నాయకత్వంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయం అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కరరావు, ఎస్ వి ఆర్ కే ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, వై వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, వాసుమల్ల సుందర్ రావు, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, కాపా శ్రీనివాసరావు, జూనియర్ గద్దర్ ఎస్ కే బాషా, మస్నా శ్రీనివాసరావు, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, సమ్మిడి జనార్ధనరెడ్డి, జగన్నాధం అజిత్, తదితరులు పాల్గొన్నారు.

# ఓయమీర్ పెళ్లి కబురు

### కోయ భాషలో పెళ్లి పత్రిక ఆవిష్కరించిన ఐటీడీఏ పీఓ...





**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** కోయ భాషలో పెళ్లి పత్రిక వచ్చేసింది. ఇప్పటివరకు తెలుగులో శుభలేఖలు వేసుకున్న ఆదివాసీలు ఇక తమ వాడుక భాష అక్షర రూపం దాల్చడంతో నూతన సరళికి శ్రీకారం చుట్టారు. ఆదివాసీ వాడుక భాషను లిపి రూపంలో తీసుకొచ్చే ప్రయత్నం చేసిన భద్రాచలం ఐ.టి.డి.ఎ సఫలీకృతమైందని చెప్పొచ్చు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..పాల్వంచ గ్రామానికి చెందిన కన్న రాజు అనే ఆదివాసి యువకుడికి భద్రాచలం జగదీష్ కాలనీకి చెందిన పూనే లక్ష్మీ శరణ్యతో ఆగస్టు 3న వివాహం ముహూర్తం ఖరారు చేశారు.ఈ క్రమంలో వీరి వివాహ వేడుక సంబంధించి కళ్యాణ ఆహ్వాన పత్రికను పూర్తిగా కోయ భాషలో ముద్రించారు. ఈ కళ్యాణ ఆహ్వాన పత్రిక చూడముచ్చటగా ఉంది.పందీర్ ముహూర్తం, పెళ్లి మూర్తం, మా సొంత నార్,కబూర్, కరంగానూర్ ఇయాల్ అంటూ కోయ భాషలో శుభ ఘడియలు,వేదిక,విందు, ఆహ్వానించువారు ఈ పదాలను పొందుపరిచి భళా ఆదివాసీ శుభ కళ్యాణ పత్రిక అనేలా రూపొందించారు. కళ్యాణ పత్రిక పై భాగాన భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఏఎస్ ప్రేరణతో 'కోయ భాషలో పెళ్లి శుభలేఖ అంటూ ముద్రించి పి.ఓ పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. సోమవారం ఈ ఆహ్వాన పత్రికను భద్రాచలం ఐటీడీఏ పీవో ఛాంబర్ లో పిఓ రాహుల్ ఐఏఎస్ ఆవిష్కరించారు.

కోయ భాష దినోత్సవం రోజునే కోయ భాషలో ఉన్న ఈ ఆహ్వాన పెళ్లి పత్రికను ఆవిష్కరించడం గమనార్హం. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ కోయ భాషలో ఉన్న పెళ్లి పత్రికను చూడటం ఆనందకరంగా ఉందన్నారు. గిరిజనుల మాతృభాషలో లిపి అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ఇందుకోసం భద్రాచలం ఐటిడిఏ ఎంతగానో చర్యలు తీసుకుందన్నారు. అంతరించిపోతున్న ఆదివాసి గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు భవిష్యత్తు తరాలకు అందించే ప్రయత్నంలో భాగంగానే భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆదివాసీల సంస్కృతిపై ప్రత్యేక అధ్యయనం చేసి ఆదివాసి తెగల ఇలవేల్పుల చరిత్రను సేకరిస్తున్నామన్నారు. నేటితరం గిరిజన బాలబాలికలకు, యువతి యువకులకు వారి భాష పై మక్కువ కలిగేలా ఐటీడీఏ ద్వారా నిర్వహిస్తున్న స్వాతంత్ర దినోత్సవ వేడుక, గణతంత్ర దినోత్సవం వేడుక, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా అందించే ఆహ్వాన పత్రికలు, ప్రభుత్వ ఉద్యోగులకు అందించే ప్రశంసా పత్రాలు కోయ భాషలోనే ముద్రించి పంపిణీ చేయడం జరిగిందని పిఓ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, గిరిజన మహిళలు, పురుషులు తదితరులు పాల్గొన్నారు.

# కుల పెద్దల తీర్పు.. కుటుంబం మొత్తం కుల బహిష్కరణ !





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని రుక్మతండాలో ఓ భూ వివాదంలో గ్రామ పెద్దలు పూణెం వెంకటరమణ, ఆమె భర్త రామస్వామి కుటుంబాన్ని కుల బహిష్కరణ చేస్తూ గ్రామంలో చాటింపు వేయడం గమనార్హం. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన పూనెం వెంకటరమణ భర్త రామస్వామి భూమిలో వేరొకరు బోర్ వేసుకున్నారు. దీంతో వెంకటరమణ తమ భూమిలో బోరు ఎలా వేస్తారంటూ వారిని ప్రశ్నించారు. దీంతో గ్రామంలో పెద్దలందరూ ఏకమై పూణెం వెంకటరమణకు వ్యతిరేకంగా పంచాయతీ నిర్వహించి అసలు నీకు భూమి లేదని ఏం చేసుకుంటావో చేసుకో అంటూ బెదిరింపులకు పాల్పడినట్లు బాధితురాలు వెంకటరమణ విలేకరులకు వివరించారు. ఆదివారం రాత్రి గ్రామంలో పూనం వెంకటరమణను కులబహిష్కరణ చేస్తున్నట్లు చాటింపు వేయడంతో పాటు వెంకటరమణ కుటుంబానికి ఎటువంటి సహాయం చేసినా, మాట్లాడినా కుల బహిష్కరణ తీర్పులో భాగంగా రూ 50 వేల జరిమానా విధించడంతో పాటు వారిని సైతం కుల బహిష్కరణ చేస్తామంటూ చాటింపు వేశారు. ఈ విషయమై బాధితురాలు వెంకటరమణ ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను సంప్రదించగా పోలీసులకు ఫిర్యాదు చేయమని చెప్పడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అలాగే రాత్రి సమయంలో కుల పెద్దలతో పాటు కొంతమంది తమ ఇంటి చుట్టూ కత్తులతో తిరుగుతూ భయభ్రాంతులకు గురి చేశారని తనకు ప్రాణహాని ఉన్నట్లు, తనకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంది. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఇల్లెందు డిఎస్పి ఆధ్వర్యంలో సోమవారం విచారణ చేపట్టారు.

# మార్షల్ ఆర్ట్సలో నేషనల్ స్టార్ ఎక్స్ లెన్సీ అవార్డు అందుకున్న కాశీ హుస్సేన్





**చుంచుపల్లి, సూర్య (మేజర్న్యూస్)–** కొత్తగూడెంకి చెందిన మాజీ అంతర్జాతీయ కరాటే క్రీడాకారుడు ప్రముఖ కుంగ్ ఫూ కరాటే మాస్టర్ పెదపాటి కాశీ హుస్సేన్ (మార్షల్ ఆర్ట్సలో)"నేషనల్ స్టార్ ఎక్స్ లెన్సీ అవార్డు" అందుకున్నారు. మార్షల్ ఆర్ట్స్ లో గత 35సంవత్సరాల నుండి కుంగ్ ఫు కరాటే విద్యార్థిగా, క్రీడాకారుడిగా, అనేక రాష్ట్ర జాతీయ,అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని అనేక పతకాలు, బహుమతులు, వివిధ అవార్డులు గెలుపొంది,శిక్షకుడిగా, ఇప్పటివరకు సుమారుగా 5000 మందికి ఉచితంగా మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇచ్చి ఇంకా అనేక మందికి శిక్షణ ఇస్తూనే ఉన్నారు. ప్రత్యేకంగా బాలికలకు ఆత్మ రక్షణ కొరకు సెల్ఫ్ డిఫెన్స్ లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. జిల్లా ,రాష్ట్ర, జాతీయ స్థాయిలో మార్షల్ ఆర్ట్స్ లో అనేక పదవులను నిర్వహించి 35 సంవత్సరాలు నుండి మార్షల్ ఆర్ట్స్ లో కొనసాగుతూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్రంలోని ,దేశంలోని వివిధ దేశాలకు చెందిన అనేకమంది మాస్టర్ల అభినందనలు పొందుతూ మార్షల్ ఆర్ట్స్ లో యువతీ యువకులకు మాస్టర్లకు ఆదర్శంగా నిలిచిన కాశీ హుస్సేన్ ,మార్షల్ట్స్ ఆర్ట్స్ లో సేవలను గుర్తించిన వై.ఎం.కె మార్షల్ ఆర్ట్స్ అకాడమీ దేశంలో ప్రతిభావంతులైన విశిష్ట సేవలు అందించిన 50 మంది మాస్టర్లను ఎంపిక చేయగా అందులో కాశీ హుస్సేన్‌కు స్థానం దక్కడం విశేషం. విజయవాడలో జరిగిన అవార్డు ప్రధాన కార్యక్రమంలో సినీ నటుడు భానుచందర్ చేతుల మీదుగా "నేషనల్ స్టార్ ఎక్సలెన్సీ అవార్డు"ను అందుకోవడం జరిగింది. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు, యుగంధర్ రెడ్డి కే .మహిధర్, కె.రాజేంద్రప్రసాద్, వై .వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుంగ్ ఫూ మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు ఐ.ఆదినారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు:కె .శ్రీనివాస్ పలు క్రీడా సంఘాల ప్రతినిధులు కోచ్ సీనియర్ క్రీడాకారులు పలువురు మాస్టర్లు కాశీ హుస్సేన్ ను అభినందించారు.

# భాష శ్రీనివాసరావు దంపతులను సన్మానించిన పద్మశాలి నేతలు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల జరిగిన సిపిఐ పార్టీ మహాసభ లో ఇల్లందు పట్టణ కార్యదర్శిగా బాస శ్రీనివాసరావు ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇల్లందు పట్టణ పద్మశాలి సంఘం నేతలు సోమవారం కోట మైసమ్మ తల్లి ఆలయం వద్ద శ్రీనివాసరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పద్మశాలి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఊస కోయిల రాజేశ్వరరావు, గంగుల రఘుబాబు మాట్లాడుతూ శ్రీనివాసరావు పద్మశాలి కుల కార్యక్రమాలలో పాల్గొనాలని, కుల బాంధవులకు ఆయన సేవలు ఎంతో అవసరమని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిరియాల రంగయ్య,ఆడెపు శివ నారాయణ, సమ్మయ్య, శ్రీనివాసరావు, సత్యనారాయణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కోట మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న పద్మశాలి సంఘ కార్యవర్గ కుటుంబ సభ్యులు



**ఇల్లందు,సూర్య(మేజర్ న్యూస్)–** పట్టణంలోని పద్మశాలి భవన నిర్మాణం రెండవ స్లాబ్ విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా సంఘం కార్యవర్గ కుటుంబ సభ్యులు కోటమైసమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల సంఘ భవన నిర్మాణాన్ని తామంత ఐక్యతగా ఉండి పూర్తి చేస్తున్నామని, కుల బాంధవులు ఈ భవనంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చునని అన్నారు. కుల బంధువుల అందరి సహాయ సహకారాలతో అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఈ భవన నిర్మాణాన్ని కొద్దిరోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు.

# ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించిన ఎస్వోటూ జీఎం రామస్వామి



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి ఇల్లందు ఏరియా జియం వి.కృష్ణయ్య ఆదేశానుసారం సోమవారం యస్ఓటు జియం కార్యాలయంలో ఏరియా సింగరేణి ఉద్యోగులకు ఏ,బి టైపు క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్లో ఫ్రెష్ ఎలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ కొరకు ధరఖాస్తు చేసుకున్న అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించారు. ఈ సందర్భంగా ఎస్ఓటు జీఎం రామస్వామి మాట్లాడుతూ అర్హత కలిగిన వారికి క్వార్టర్ అలాట్మెంట్ ఉత్తర్వులు జారిచేయబడతాయని క్వార్టర్ ఎలాట్మెంట్ కమిటి వారు పూర్తి పారదర్శకంగా ఎలాంటి సిఫార్సులకు తావులేకుండా నిబంధనలకు అనుగుణంగా క్వాటర్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజియం(పర్సనల్) అజ్మీర తుకారాం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ అజయ్, జూనియర్ అసిస్టెంట్ వీరన్న, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కనకయ్య



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** ఇల్లందు పట్టణంలో రూ.38 కోట్లతో నిర్మిస్తున్నా నూతన వందపడకల ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. సోమవారం నూతన భవన నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆకస్మికంగా సందర్శించి నిర్మాణ పనులను నిశితంగా పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణాన్ని శరవేగంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చి ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని కాంట్రాక్టరుకి సూచించారు. వీలైనంత త్వరగా ఆసుపత్రిని ప్రారంభించేలా నిర్మాణ పనుల్ని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండలరాము, మడుగు సాంబమూర్తి, బొల్లా సూర్యం, చిల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డవారిని అధిష్టానం ఎప్పుడు మర్చిపోదు





టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములును సన్మానించిన పాల్వంచ నాయకులు

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – టీపీసీసీ జనరల్ సెక్రటరీగా నాగా సీతారాములు నియామకం ద్వారా పార్టీ అభివృద్ధి కోసం కష్టపడ్డవారిని అధిష్టానం ఎన్నడు మర్చిపోదని మరోసారి రుజువు చేసినట్టు అయిందని పాల్వంచ కాంగ్రెస్ నాయకులు అన్నారు. పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలో నాగా సీతారాములును పాల్వంచ కాంగ్రెస్ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా నూకల రంగారావు మాట్లాడుతు పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించి కీలక బాధ్యతలు అప్పగించడం హర్షించతగ్గ విషయమని, 30 సంవత్సరాలనుండి పార్టీ అభివృద్ధి కోసం చేస్తున్న నాగా సీతారాములుకు పదవీ రావడం ఆనందంగా ఉందని తెలిపారు. కష్టపడే వారికి పదవులు రావడం ఎంతో సంతోషకరమని చెప్పారు. అన్ని వేళల కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో అండగా ఉండే నాగా సీతారాములు రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ కాంగ్రెస్ నాయకులు, ఐఎన్టియూసి నాయకులు, అనుబంధ సంఘ నాయకులు,మహిళా సంఘ నాయకులు,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండో వార్డు వైకుంఠధామం నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

బ్రిడ్జి నిర్మాణంలో టిఆర్ఎస్ అవినీతిని బయట పెట్టాలి

అందుబాటులో తెచ్చిన ఎమ్మెల్యే కోరం కనకయ్య కు కృతజ్ఞతలు తెలిపిన దొడ్డ డానియల్



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – గత ప్రభుత్వం హయాంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన రెండో వార్డు వైకుంఠధామం నిధుల దుర్వినియోగంపై అధికారులు విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు కార్యకర్తలతో కలిసి ఆయన రెండవ వార్డు వైకుంఠధామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠధామం నిర్మాణానికి గత ప్రభుత్వం నుండి రూ. 30 వేలు మంజూరు అయ్యాయని నాసిరకం పనులతో కేవలం రూ.15 వేలు ఖర్చు చేసి ఉంటారని, మిగిలిన నిధులపై విచారణ జరపాలని అన్నా రు. అదేవిధంగా బ్రిడ్జి నిర్మాణం కోసం సింగరేణి సంస్థ వారు ఇచ్చిన ఇనుప సామాగ్రిని లెక్క చూపాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ బ్రిడ్జిని అడ్డుపెట్టుకొని కొందరు సొమ్ము చేసుకున్నారని, ఇప్పటికైనా వారికి జ్ఞానోదయం కలిగితే మిగతా సొమ్ము స్మశాన వాటిక అభివృద్ధి కోసం ఖర్చు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

# ఈనెల 23న జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయండి

ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 23న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఏఐఎస్ ఎఫ్, ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది.సోమవారం పట్టణపరిధిలో విద్య సంస్థల సన్నాహక సమావేశం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్య అభిమన్యు పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థలను గాలికి వదిలేయడం సరైనది కాదు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి రావలసిన స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ రూ 8000.వేల కోట్ల బకాయిలు పెండింగ్లో ఉండడంతో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది.కాలేజీ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని వేధిస్తున్నారని, గత ప్రభుత్వం మన ఊరి మనబడి అనే కార్యక్రమం పెట్టి ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న మూత్రశాలలను మరుగుదొడ్లను వంటశాలలను పాత బిల్డింగ్లను కూల్చివేసి కొత్తవి కడతామని చెప్పి వదిలేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలు వేసి కనీసం విద్యార్థులకు అందించవలసిన మూత్రశాలలు మరుగుదొడ్లనైన నిర్మించకపోవడం వల్ల విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. అమ్మాయిలు, అబ్బాయిలు బయటికి వెళ్లడం వల్ల అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని భవనాలు, మరుగుదొడ్లు, మూత్రశాలలు,వంట గదులను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలు చట్టాల ప్రకారం ఏ ఒక్క ప్రైవేటు ,కార్పోరేట్ విద్యా సంస్థలు నడవడం లేదు ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజుల దోపిడి చేస్తున్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రైవేటు,కార్పొరేట్ విద్య సంస్థలో పకడ్బందీగా అమలు చేయాలి. నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ లో తీర్మానం చేయాలని తదితర డిమాండ్స్ పైన జూలై 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ బందుకు విద్య సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు మేధావులు సహకరించి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ,ఎస్ఎఫ్ఐ నాయకులు కిరణ్ సతీష్ వంశీ రమణ వెంకటేష్ సత్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి చేనులో అరకపట్టి పాటుచేసిన ఎమ్మెల్యే

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు నియోజకవర్గం శాసనసభ్యులు కోరం కనకయ్య టేకులపల్లి మండలంలో స్వగ్రామమైన కోయగూడెం గ్రామ సమీపంలో ఉన్న, తన వ్యవసాయ భూమిలో పంచెకట్టుతో అరకపట్టి పత్తిచేనులో సోమవారం పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ తాటిపాముల సురేష్, టేకులపల్లి,బోడు ఎస్.ఐలు రవీందర్, శ్రీకాంత్, ఆత్మ కమిటీ చైర్మన్ పోడ మంగీలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావూరి సతీష్, భద్రం, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.



# పిడుగుపాటుకు 15 మేకలు మృతి



సుజాతనగర్,సూర్య(మేజర్ న్యూస్) – పిడుగుపాటుకు 15 మేకలు మృతి చెందిన ఘటన సుజాతనగర్ మండలంలోజరిగింది. సోమవారం సుజాతనగర్ గ్రామంలోని మల్లెల హన్మంతరావు జామాయిల్ తోటలో పిడుగు పాటుకు కాసాని ఐలయ్య కాలనీ నివాసుడైన కేసుపాక శ్రీనుకి చెందిన 15 మేకలు మరణించాయి. మరణించిన మేకలు విలువ సుమారు రూ 1లక్ష 50వేలు ఉంటుందని స్థానిక రైతులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి తనకు నష్టపరిహారం చెల్లించాలని తనను ఆదుకోవాలని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. భారీ వర్షాలు, పిడుగులు,ఉరుములు పడుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే అధికారులు సూచనలు చేస్తున్నారు.

# ఇల్లందు ఏరియా జిఎం ఆఫీస్ ముందు కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా

డిబ్లాక్ జెకె సివిల్, కార్మికుల జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్





ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) – ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర మహాసభల పిలుపు మేరకు కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు పెన్షన్ రూ 9వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిఎం ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం జిఎం పీఎం కృష్ణయ్యకు, కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వినతి పత్రం ద్వారా అందజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి బ్రాంచి కార్యదర్శి కొత్తపల్లి రఘు జిఎంకు వివరిస్తూ గత 30 సంవత్సరాలుగా సింగరేణి ఇల్లందు వివిధ డిపార్ట్మెంట్లో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికుల టెండర్లను తగ్గించకుండా పాత టెండర్ లోని మ్యాన్ పవర్ ప్రకారం పిలవాలని డిమాండ్ చేశారు.సోలార్ కార్మికులకు వెంటనే ఉపాధి కల్పించే విధంగా జిఎం గారు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.జీతాలు ప్రతినెల ఏడవ తారీకే చెల్లించాలని జీతాలు చెల్లించకపోవడం అత్యంత బాధాకరమైన విషయమని వారి దృష్టికి తీసుకుపోయారు.కాంట్రాక్టర్లకు కొత్త ఎస్ఆర్ ప్రకారం బిల్లులు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉదాహరణకు ఏడు రూపాయలు ఉన్న చీపురు కట్ట రూ 30 లు అయింద న్నారు. కాంట్రాక్టర్ల సమస్య పరిష్కరించి వారు టెండర్లలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకొని కార్మికులకు ఉపాధి కల్పించాలని ఈ సందర్భంగా జిఎం గారికి విజ్ఞప్తి చేశారు.ఈ జిఎం ఆఫీస్ ధర్నాలో, బ్రాంచి అధ్యక్షురాలు కే వెంకట బాయ్, కేటీసి రామ్ కుమార్, శేఖర్, విజయ రాజేశ్వరి, తరుణ్ బాబురావు దుర్గ, చిలకమ్మా, లింగమూర్తి, మధు భాగ్యమ్మ, అశోక్ చందర్ శ్రీను, సుమిత్ర, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటు వల్ల మరణించిన మేకలు

శ్రీను కుటుంబానికి న్యాయం చేయాలి

రూ 5 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు




సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్) – మండలంలో జామాయిల్ తోట వద్ద స్థానిక సిపిఎం నాయకుడైన కేసు పాక శ్రీను కు చెందిన 15 మేకలు పిడుగుపాటుతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ జిల్లా ప్రతినిధిని బృందం సంఘటన స్థలానికి వెళ్లి మేకలు మరణించిన స్థలానికి పరిశీలించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేసు పాక శ్రీనివాస్ కుటుంబానికి ఆధారంగా నిలిచిన మేకల అకాల మరణం పట్ల తీవ్ర దిబ్బంతిని వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు వెంటనే ప్రభుత్వం స్పందించి పిడుగుపాటు తో మరణించడం వల్ల శ్రీను కుటుంబానికి రూ 5 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాలు నేపథ్యంలో ఇటువంటి సంఘటనలు సహజంగా చోటు చేసుకుంటారని ప్రభుత్వం సంబంధిత అధికారులు వెంటనే ఈ విషయాన్ని పరిశీలన చేసి శ్రీను కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకల శ్రీనివాస్, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, వీర్ల రమేష్ , సిపిఎం సుజాతనగర్ మండల నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి ముఠా అరెస్ట్

## - వారి నుంచి మోటార్ సైకిల్ ,గంజాయిని మూడు సెల్ ఫోన్లు స్వాధీనం

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

జులాయిగా తిరుగుతూ చెడు వ్యసనాలకు బానిసై డబ్బును సులువుగా సంపాదించాలని ఇద్దరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డ సంఘటన సత్తుపల్లిలో ఆదివారం జరిగింది. సత్తుపల్లి సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ఆదివారం పత్రికలకు విడుదల చేసిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన జుంజునూరు సింహాద్రి, సందీప్, ఇద్దరు చెడు వ్యసనాలకు బానిసై ఎ ఒరిస్సా రాష్ట్రం నుండి పూసలకుంట గ్రామానికి చెందిన ఒక వ్యక్తి దగ్గర నుంచి గంజాయిని కొనుగోలు చేసి వాటిని 100 గ్రాములు చిన్న ప్యాకెట్స్ గా చేసి ప్యాకెట్ వెయ్యి రూపాయలు చొప్పున పై ఇద్దరూ వ్యక్తులు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సా లకు తిరుగుతూ, మరికొంత డబ్బుతో గంజాయిని కొనుగోలు చేసి విక్రయిస్తున్నారు. సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ గోదాం వైపువెళ్లి పోలీసులు శనివారం పెట్రోలింగ్ చేస్తుండగా అక్కడ ఉన్న ఐదుగురు వ్యక్తుల్లో పోలీసులను చూసి పారిపోతుండగా ముగ్గురును పట్టుకొని విచారించగా వారు గంజాయి అమ్ము తున్న విషయాలను చెప్పినట్లు సీఐ తెలిపారు. నేరస్తుల నుండి వశపరుచు కున్న 632 గ్రాముల గంజాయిని, ఒక మోటార్ సైకిల్,



మూడు సెల్ ఫోన్ లు, వెయ్యిరూపాయలు డబ్బులు వారి నుండి స్వాధీనం చేసుకోవడం జరిగింది. రేజర్ల గ్రామానికి చెందిన జుంజునూరి సింహాద్రి, సందీప్, గంజాయి కావలసిన వారిని ఎక్కడకైనా రమ్మని చెప్పి అమ్ముతూ వచ్చిన డబ్బులు తన జలసాలకు వాడుకొని కొన్ని డబ్బులు మిగిల్చుకొని వాటితో మళ్ళీ గంజాయి కొనుక్కొని తీసుకొని వచ్చి అమ్ముతూ ఉంటాడు. అదే విధముగా శనివారం కిష్టారం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఇద్దరు మైనర్లు లు, జుంజునూరు సింహాద్రి, సందీప్, ని గంజాయి కావాలని అడుగగా, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ వద్దకు వస్తే ఇస్తానని చెప్పగా, అక్కడకు జుంజునూరు సింహాద్రి, సందీప్ వచ్చి ఉండగా, అతని దగ్గరకు ఆ నలుగురు వ్యక్తులు మోటార్ సైకల్ వేసుకొని వచ్చి తలో ప్యాకెట్ కొనుక్కొని, ఇద్దరు మైనర్లు ఒక్క పాకెట్ కు 1000/రూపాయలు మాత్రమే ఇచ్చి, మిగిలిన 1000 రూపాయలు తరువాత ఇస్తాము అని చెప్పి డబ్బులు ఇచ్చినారు. దానికి ఎప్పుడు కొనేవారేగా అని సింహాద్రి, సందీప్, సరే అని, అక్కడ మిగిలిన ఇద్దరు డబ్బులు ఇచ్చేలోపు పోలీసు వారి వాహనం రాగా చూసి పారిపోయి నారు. అక్కడ జుంజునూరి సింహాద్రి, సందీప్, ఇద్దరు మైనర్లు దొరకగా, వారి వద్ద నుండి పైన తెలిపిన గంజాయి మోటార్ సైకిల్ సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కోర్టుకి వారిని రిమాండ్ చేసినట్లు సీఐ శ్రీహరి తెలి పారు. ఈ పెట్రోలింగ్లో ఎస్సై జి అశోక్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుట్టపై మానవ అస్థిపంజరం గుర్తింపు

## - విచారణ చేపట్టిన వీఎం బంజర్ పోలీసులు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలంలో మానవ అస్థిపంజరం కనిపించడంతో స్థానికంగా కలకలం రేగింది. పెనుబల్లి మండలంలోని కొత్త లంకపల్లి గ్రామ శివారులోని కుక్కల గుట్టపై పశువుల కాపరులకు మానవ అస్థిపంజరం కనిపించడంతో వీఎం బంజర్ పోలీసులకు సమాచారం అందించారు. వి ఎం బంజర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దుస్తుల ఆనవాళ్లతో మహిళ అస్తి పంజరంగా గుర్తించారు. చనిపోయి సుమారు 5,6 నెలలు ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ మధ్యకాలంలో పలు పోలీస్ స్టేషన్లలో మహిళ అదృశ్యం కేసులు ఏమైనా నమోదు అయ్యాయా అని హత్య లేక ఆత్మహత్య అన్న కోణంలో దర్యాప్తు చేపట్టారు. హత్య లేక ఆత్మ హత్యా అన్న కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గత ఆరేళ్ల క్రితం ఇదే కుక్కల గుట్టపై ఇంజనీరింగ్ విద్యార్థినిని ప్రేమ వ్యవహారంలో హత్యా చేసాడు. ఇదే ప్రాంతంలో ఓ వివాహిత కూడా హత్యకు గురైంది. అప్పటిలో ఈ ఘటనలు సంచలనంగా మారాయి. మరలా ఇదే గుట్టపై మహిళా అస్తిపంజరం లభించడం కలకలం రేపుతుంది.

# బి టెక్ ఫలితాలలో అగ్రస్థానంలో నిలిచిన సాయిస్ఫూర్తి విద్యార్థులు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు బిటెక్ నాలుగవ సంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాలు సోమవారం జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైద రాబాద్ వారు ప్రకటించిన ఫలితలలో సాయిస్ఫూర్తి ఇంజ నీరింగ్ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అగ్రస్థానంలో నిలిచి కళాశాల ఘనతను పునరావృతం చేసారని కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి.శేషారత్నకుమారితెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి. పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ శ్రీమతి బండి. అన్విదగారు వర్చువల్ గా మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు



విద్యార్థినీ, విద్యార్థుల కృషి అభినందనీయమని చెప్పా రు. కళాశాల సెక్రటరి కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడు తూ జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరా బాద్ పరిధిలో మంచి అకాడమిక్ ఎక్సలెన్స్ ను సాధించే బహుకొద్ది కళాశాలల్లో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల అని చెప్పారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. కళాశాల పరీక్షల విభాగాధిపతి డాక్టర్ పాముల.శేఖర్ బాబు మాట్లాడుతూ మంచి ఫలితాలు సాధి ంచిన విద్యార్థినీ, విద్యా ర్థులను అభినందించారు. అన్నిఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు మొదలగు వారు విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

# ఇంటింటికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు

## - ప్రజలకు వివరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాను సారం పెనుబల్లి మండలం వి .యం.బంజరు గ్రామపంచాయతీ పరిధిలో గల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ పథకాలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇల్ల లబ్ధిదారులను కలుసుకొని వారికి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన బిల్లులు వస్తున్నాయా లేదా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.అలాగే ప్రతి గడప గడపకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరి ంచారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పథకాలు ఫ్రీ బస్సు,రైతు బోనస్,రుణమాఫీ, ఆత్మీయ భరోసా,ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, 500 గ్యాస్ సిలిండర్ తదితర పథకాల గురించి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వి యం బంజరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోగినేని రమేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేకతోట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగా నిరంజన్ గౌడ్, భూక్య పుల్లయ్య, ఆచంటి శ్రీనివాసరావు,వంగా వెంకటేశ్వరావు, భూక్య ప్రసాద్, భూక్య పంతులి, మాజీ ఎంపీటీసీ వంగా ఝాన్సీనిరంజన్ గౌడ్ పాల్గొన్నారు.

# వ్యవసాయ బావిలో దూకి వివాహిత ఆత్మహత్య....

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



కొత్త కుప్పెన కుంట్ల గ్రామంలో విషాదం నెలకొంది.కుటుంబంలో మనస్పర్థలు వివాహిత బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం కొత్త కుప్పెనకుంట్ల గ్రామం లోని గుట్టపాడు కు చెందిన గొల్లమందల వంశీ (22) అదే గ్రామానికి చెందిన గొల్లమందల జయమణి (23) ప్రేమించుకున్నారు. వారి ఇద్దరిలో భర్త ఒక ఏడాది చిన్న వాడు కావడం తో పెద్దలు వీరి పెళ్లిని నిరకరించారు. పెద్దలను కాదని నాలుగేండ్ల క్రితం వీఎం బంజరు పోలీస్ స్టేషన్ లో ప్రేమ వివాహం చేసుకున్నారు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో వీరిద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయని వస్తుంది. సోమవారం సాయంత్రం కూడా భార్య, భర్తలు ఘర్షణ పడి భార్య ఇంటి వెనక ఉన్న వ్యవసాయ బావిలో దూకిందని స్థానికులు తెలియజేశారు. ఆమె దూకడం గుర్తించిన స్థానికులు భర్త కు సమాచారం తెలిపి ఆమెను బయటకు తీసేలోపు అప్పటికే మృతి చెందిందినట్లు తెలిపారు. మృతురాలికి 3 ఏళ్ల పాప, ఏడాది వయసు బాబు ఉన్నారు. వీఎం బంజరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నిరుపేద విద్యార్థులకు నోటు పుస్తకాలు రంగు పెన్సిల్ వితరణ

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 21 :**



పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త దోసపాటి భాస్కర్ రావు స్ఫూర్తి ఫౌండేషన్ వారు పేద విద్యార్థుల కొరకు తలపెట్టిన ఒక పలక ఒక బలపం ఒక పుస్తకం అనే కార్యక్రమానికి తమవంతు సహాయంగా 90 నోట్ పుస్తకాలు రంగు పెన్సిల్స్ 60 పెట్టెలు స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు కి సోమవారం అందించటం జరిగింది ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఫౌండేషన్ వారు చేస్తున్న అనేక కార్యక్రమాలు జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం అన్నపూర్ణ కార్యక్రమం ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థుల మెడిసిన్ నీట్ ఐఐటి ఇంజనీరింగ్, నర్సింగ్ చదువులకు చేస్తున్న సహాయ కార్యక్రమాలు స్వయంగా చూసి తమ వంతు సహాయంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సుమారు 2000 రూపాయల విలువ చేసే బుక్స్ అందించారు.

ఫౌండేషన్ వారి కార్యక్రమాలకు స్పందించి నోటు పుస్తకాలు అందించిన దాతలు దోసపాటి భాస్కర్ రావు కి వారి కుటుంబ సభ్యులు ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ ప్రతినిధి వరకా రామారావు వాలంటీర్లు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మానవత్వం చాటుకున్న పోట్రు ప్రవీణ్



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 21 :**

కప్పల బంధం రోడ్డు లో నివాసముంటున్న మాచర్ల కృష్ణ వారి కుటుంబానికి తీరని లోటు మాచర్ల కృష్ణ కుటుంబ సభ్యుల్ని పరామర్శించి వారి కుటుంబానికి కొంత ఆర్థిక సహాయాన్ని పోట్రూ లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ అధినేత పోట్రు ప్రవీణ్ ద్వారా వారి కుటుంబ అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాటమనేని వెంకటేశ్వరరావు పోట్రు కిరణ్ మాజీ వార్డ్ సభ్యులు కమ్మి సిహెచ్ కిరణ్ రామారావు నయూమ్ గద్దె నరేష్ ఖమ్మం పాటి రమేష్ బిఆర్ఎస్ కల్లూరు మండల ప్రచార కమిటీ కార్యదర్శి ఏనుగుల అంజి పాల్గొన్నారు.

# మీది దొర పాలన.... మాది ప్రజాపాలన....

-దమ్ముంటే చర్చకు రండి....

- ప్లేస్ మీరు చెప్పిన సరే... మమ్మల్ని చెప్పమన్నా సరే...

- అభివృద్ధిని చూసి ఓర్వలేక నిందలు...

- ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా



**కల్లూరు జులై21(సూర్య న్యూస్):**

సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ నియోజకవర్గాన్ని, కల్లూరు మండలాన్ని అభివృద్ధి చేయలేదని మాట్లాడిన బిఆర్ఎస్ నాయకులకు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి బహిరంగ సవాల్ విసిరారు.కల్లూరు వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎం సి చైర్మన్ నీరజా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, తక్కిళ్ళపాటి దుర్గాప్రసాద్, లక్కినేని కృష, ఏనుగు సత్యంబాబు, కెవిఆర్ మాట్లాడుతూ కల్లూరు లో జరిగిన అభివృద్ధి పై దమ్ము, ధైర్యం ఉంటే బిఆర్ఎస్ నాయకులకు బహిరంగ చర్చకు రావాలని, ప్లేస్ మీరు చెప్పిన సరే, మమ్మల్ని చెప్పమన్నా సరే ఎప్పుడు ఎక్కడికి రమ్మంటే, అక్కడికి వచ్చి నియోజకవర్గ అభివృద్ధి, కల్లూరు మండలం అభివృద్ధి గురించి చర్చిద్దామని సవాల్ విసిరారు. కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులను, స్థానిక ఎమ్మెల్యే పై నిందలు వేసిన బిఆర్ఎస్ నాయకులకు బహిరంగ చర్చకు సిద్ధంకావాలని హెచ్చరికలు జారీ చేశారు. ఈ నియోజకవర్గంలో 15 సంవత్సరాల్లో జరిగినటువంటి అభివృద్ధి,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ 18 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే రాగమయి చేసి చూపించారని, నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 800 కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందని, జరిగిన అభివృద్ధి మీ కళ్ళకు కనిపించట్లేదా అంటూ ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు కళ్ళు తెరిచి జరిగిన అభివృద్ధి చూడాలని హితవుపలికారు. బిఆర్ఎస్ హయాంలో కుంటుపడినటువంటి అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రాగమయి మంత్రుల సహకారంతో నిధులు సమకూర్చి పూర్తి చేశారని అన్నారు. ఈ ఘనత రాగమయి దాయానంద్ దే అని అన్నారు. ఎలక్షన్ ముందు ఆడావిడిగా తూతూ మంత్రంగా పనులు ప్రారంభించి, గాలికి వదిలేచిన మీరా అభివృద్ధిపై మాట్లాడేది. ఇప్పటికైనా నియోజకవర్గంలో, మండలంలో జరుగుతున్న అభివృద్ధిని చూడాలని ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కల్లూరు మండలంలో సుమారు 1000 ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన వారికి రేషన్ కార్డు ఇవ్వడం జరిగిందని, గత బి ఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నామమాత్రంగా ఇల్లు ఇచ్చి, రేషన్ కార్డులు ఊసే లేదని, మీరా కాంగ్రెస్ పార్టీ నిమర్శించేదని బిఆర్ఎస్ నాయకులకు చురకలం అంటించారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, నియోజకవర్గంలో మండలంలో అభివృద్ధి జరగలేదని మీరు అనుకుంటే, జరిగిన అభివృద్ధిపై ఏ గ్రామంలోకి వచ్చిన చూపిస్తామని సవాల్ విసిరారు. సీతారామ ప్రాజెక్టు ముమ్మాటికి తుమ్మల నాగేశ్వరరావు పుణ్యమే అని, ఇందులో ఎలాంటి సందేహం లేదని అన్నారు.గోదావరి నీళ్లతో నియోజకవర్గ రైతుల కాళ్ళు తడుపుతా అని చెప్పి నిరూపించారని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, బోనస్ రైతుల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో రైతును రాజు చేసే విధంగా సంక్షేమ పథకాలు అందించిందని, మీది దొర పాలన మాది ప్రజా పాలన.అందుకు నిదర్శనం గృహజ్యోతి, గృహలక్ష్మీ,ఉచిత బస్ ప్రయాణం(మాహాలక్ష్మి)వంటి పథకాలు అభివృద్ధికి నిదర్శనం అని, ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు కళ్ళు తెరిచి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూడాలని అన్నారు. గవర్నమెంట్ హాస్పిటల్ నిర్మాణం అసంపూర్తిగా నిలిచి ఉంటే దానికి సంబంధించిన అధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయించి త్వరగతిన పూర్తి చేయించింది ఘనత ఎమ్మెల్యే రాగమయి కె దక్కుతుందని, అలాగే షాదీ ఖానా నిర్మాణం అసంపూర్తిగా ఉంటే,33 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి నిర్మాణం పూర్తి చేయించారని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని, కల్లూరు మున్సిపాలిటీ అయ్యే అర్హత ఉన్నా కూడా పట్టించుకోకుండా ఉంది మీరు కాదా? ఈరోజు మున్సిపాలిటీ అయిందంటే దానికి కారణం మంత్రులు పొంగులేటి, తుమ్మల,ఎమ్మెల్యే రాగమయి నే అని, మున్సిపాలిటీకి అభివృద్ధికి 15కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని,ఎమ్మెల్యే రాగమయి సారథ్యంలో మున్సిపాలిటీ విలీన గ్రామాలలో 15కోట్ల రూపాయల తో త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని ఇప్పటికైన బి ఆర్ ఎస్ నాయకులు కళ్ళు తెలిసి జరిగిన జరుగుతున్న అభివృద్ధి చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, పెదబోయిన శ్రీనివాసరావు,నోటి కృషారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఆళ్ళకుంట నరసింహారావు,నాయకులు బైర్ల కాంతారావు, ఏనుముల రాము,ముకర విజయరావు,మట్టా రామకృష్ణ,ఉస్మాన్ తురాబలి, కొర్రా నరసింహారావు, జంగా పిచ్చిరెడ్డి, భూక్య శివకుమార్,పంతులు,దామల సురేష్ బాబు, మేకలరవికుమార్, వేము దినాకర్,ఎస్ కె బాజి,పొన్నూరు వెంకటేశ్వరరావు, తోట సుబ్బారావు, రాచబోయిన శ్రీనివాసరావు, తరితరులు పాల్గొన్నారు.

# వైరాలయన్స్ క్లబ్‌లకు 18 సేవ అవార్డులు

**వైరా సూర్య మేజర్ న్యూస్:**

వైరా లయన్స్ క్లబ్బులకు 20.24.25 సంవత్సరానికి గాను ఉత్తమ సేవలందించి నందుకు వైరా లయన్స్ క్లబ్ మరియు గ్రేట్ విజన్ క్లబ్ లకు 18 అవార్డు లు లభించాయి ఎల్ సి ఐ ఎఫ్ కు నాలుగవ వార్డులు ఎల్సిఐ ఎఫ్ డిస్టిక్ అవార్డు జీఎస్టీ కోఆర్డినేటర్ అవార్డు క్లబ్ ఎక్సెన్షియల్ అవార్డులు రెండు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్స్ మెడల్ అవార్డు గ్రేట్ విజన్ క్లబ్ కు ఉత్తమ సేవల గాను ఆరు అవార్డులు జిల్లా కమిటెడ్ క్లబ్ అవార్డు ఉత్తమ కమిటెడ్ ప్రెసిడెంట్ అవార్డు ఊటుకూరు శ్రీకాంత్ ఉత్తమ సెకండ్ బెస్ట్ ట్రెజరర్ గా ఉయ్యూరి రామకృష్ణ ఈ వారం నల్గొండలో జరిగిన ప్రజ్ఞ అవార్డు ఫంక్షన్లో మాజీ గవర్నర్ యారాల ప్రభాకర్ రెడ్డి చేతులు మీదుగా అందుకున్నారు 18 అవార్డులు అందుకోవటం పట్ల పాస్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావు క్లబ్బు ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాది నేని సునీత జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి వనమా విశ్వేశ్వరరావు నూకల ప్రసాద్ రావు నూకల శ్రీనివాసరావు గజ్జల కృష్ణమూర్తి తోటకూర శ్రీకాంత్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఉపాధ్యక్షులు రంగా



సత్యనారాయణ ఏపూరి రాజారావు పి ఆర్ ఓ పులికృష్ణార్జునరావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ జిఎస్టి కోఆర్డినేటర్స్ కొల్లా రాంబాబు షేక్ లాల్ అహ్మద్ కన్యదారి అను మాయమ్మ క్లబ్ సభ్యులు మిట్టపల్లి సత్యంబాబు మాదినేని దుర్గాప్రసాద్ పుప్పాల అనంతరామయ్య నల్లమోతు లక్ష్మీనారాయణ మరికంటి రాంగోపాల్ కట్ల సురేష్ తాటికొండ రాము మిట్టపల్లి నాగి సూతకాని జైపాల్ మోహన్ రెడ్డి పోలా శ్రీనివాసరావు మరికంటి రాంగోపాల్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మట్టా దంపతులు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గే 83వ జన్మ దిన వేడుకలను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సమక్షంలో ఘనంగా జరిగాయి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టిన రోజు సందర్భంగా మల్లికార్జున ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు, నిర్విరామ సేవ,మీకు దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరు కుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,జాతీయ బిసి సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయుకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దండి భాస్కర్ స్మారక స్థూపానికి సురేష్ నివాళి

- అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరణ



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురంలో గల అమరజీవి కామ్రేడ్ దండి భాస్కర్ స్మారక స్తూపానికి ఆయన సోదరుడు దండి సురేష్ సోమవారం నివాళులర్పించారు. సిపిఐ జిల్లా కార్యదర్శిగా.. ఖమ్మం నగరంలోని గిరి ప్రసాద్ భవన్ లో బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో తొలుత కుటుంబ సభ్యులు , స్థానిక సిపిఐ కార్యకర్తలతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన ఆయనను సత్యనారాయణపురం, చిన్న తండా, రెడ్డిపల్లి ,పల్లెగూడెం ,గొల్లగూడెం, పెద్ద తండా, మద్దులపల్లి, కాచిరాజు గూడెం, కాస్నా తండా, గూడూరుపాడు, కామంచికల్ ,దారేడు ,పడమటి తండాతో పాటు తదితర గ్రామాలకు చెందిన సిపిఐ కార్యకర్తలు, నాయకులు కలిసి పుష్పగుచ్చాలను అందజేసి శాలవులతో సత్కరించారు. అలాగే దండి మిత్రులు, శ్రేయోభిలాషులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా దండి సురేష్ సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికవ్వడంతో ఆదివారం రాత్రి ఏదులాపురం పాత పంచాయతీ పరిధిలో శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. ఆనందోత్సాహంతో టపాసులు కాల్చి వేడుకల జరుపుకున్నారు.

## పుట్టినరోజున అన్నదానం....



**మధిర సూర్య మేజర్ న్యూస్**

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ నందు గోగుల సత్యనారాయణ స్వర్ణలత ( తాతయ్య నాయనమ్మ ) లేటు కుంచాల సాంబశివరావు గురవమ్మ (తాతయ్య అమ్మమ్మ ) ల ముద్దుల మనవరాలు గోగుల క్రాంతి కుమార్ - శివకుమారి కుమార్తె దాక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేకు కటింగ్ పండ్లు స్వీట్లు పంచి అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు దాక్షజ్ఞ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు

# మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్

**– ట్రయిల్ రన్ ఈనెల 24 న నిర్వహించాలి – మంత్రి తుమ్మల, – నేషనల్ హైవే ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు మార్పు చేయాలి**

**– వెలుగుమట్ల అర్బన్ పార్కు లో సాగునీటి పైప్ లైన్ వేయాలి , – ఖమ్మం నగరంలో రహదారుల విస్తరణ చేపట్టాలి.**

**– ఇళ్ళు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రఘునాథపాలెం మండలంలోని చెరువులన్నింటిని ఈనెల 24వ తేదీ న ట్రయల్ రన్ వేసి చెరువులు నీటితో నింపే లా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పెండింగ్లో ఉన్న పనులన్నీటిని సత్వరమే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద సబ్ స్టేషన్ నిర్మాణం కోసం యన్.పి.డి.సి.యల్ సిఎండి వరుణ్ రెడ్డి తో మాట్లాడి తక్షణమే టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. ఇరిగేషన్ అడ్వైజర్ శ్రీ పెంటా రెడ్డి గారితో మాట్లాడి ఈనెల 24వ తారీఖున ట్రయిల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పై కోడుమూరు గ్రామం వద్ద ఉన్న హై టెన్షన్ లైన్ ను తక్షణమే మార్చేలా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో డైరెక్టర్ లతా వినోదకు సూచించారు. నేషనల్ హైవే మరియు ట్రాన్స్కో అధికారులు సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో వన్యప్రాణులకు త్రాగు నీరు మరియు నర్సరీ మొక్కలకు నీటిని అందించేందుకు కొదమూరు లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి వెలుగుమట్ల అర్బన్ పార్క్ వరకు పైప్ లైన్లు వేసేలా చర్యలు తీసుకోవాలని. ఆ డిజైన్లను డీఎఫ్ఓ తో సమన్వయం చేసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచనలు చేశారు. ఖమ్మం నగర సుందరీకరణ కోసం రహదారులను విస్తరించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు చుట్టూ రహదారుల విస్తరణను వ్యక్తిగతంగా పరిశీలించి ఎవరినైనా గృహాలు కోల్పోతే వారికి డబల్ బెడ్రూం ఇల్లులు కానీ ఇందిరమ్మ ఇల్లు కానీ కేటాయించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు అదేవిధంగా మాస్టర్ ప్లాన్ ను సత్వరమే ఆమోదం పొందేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరినారు.

# పేద ప్రజలకు ప్రాథమిక వైద్యం అందిస్తున్న ఆర్ఎంపీలపై దాడులను ఆపాలి

**–గ్రామీణ వైద్యుల సేవలకు పెరుగుతున్న ప్రజా ఆదరణ**

**–ఆర్ఎంపీలకు గుర్తింపునిచ్చేంత వరకు పోరాటమే**

**–కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి**

**–గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించాలి**

**–గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల**

**కారేపల్లి జూలై 21: సూర్య (మేజర్ న్యూస్):**



నిత్యం గ్రామాలలో ప్రజలతో మమేకమై జీవిస్తూ ప్రాథమిక వైద్యం చేసుకుని జీవించే గ్రామీణ వైద్యులపై ఐఎంసి,ఐ ఎం ఏ డాక్టర్ల దాడులను ఆపివేసి గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించి స్వేచ్ఛగా గ్రామాలలో వైద్యం చేసుకునే వెసులుబాటు కల్పించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కారేపల్లిలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆర్ఎంపి,పిఎంపీలకు ప్యారామెడికల్ బోర్డు ద్వారా శిక్షణ ఇచ్చేందుకు నిధులు మంజూరు చేసిన శిక్షణ ఇచ్చిన విధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పారామెడికల్ బోర్డు కు సరిపడా నిధులు విడుదల చేసి ఆర్ఎంపీపీ ఎంపీలకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇవ్వాలనికోరారు.ఎలాంటి రహ దారి సౌకర్యంలేని మారుమూల ప్రాంతాలలో సైతం రేయి అనక పగలనక పేద ప్రజలకు సేవా భావంతో అతి తక్కువ ధరకు మారుమూల పల్లె ప్రజలకు ప్రాథమిక వైద్యం అందిస్తున్న ఆర్.ఎం.పి,పి.ఎం.పిలపై కొంతమంది క్వాలిఫైడ్ డాక్టర్లు కక్ష పూరితంగా వ్యవహరిస్తూ ఎలాంటి వైద్య సేవలు అందించరాదని గ్రామ గ్రామం తిరుగుతూ ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను సీజ్ చేయటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఆర్ఎంపీలపై దాడులు చేసి క్లినిక్ లను సీజ్ చేస్తే ప్రజల తిరుగుబాటుకు గురికాక తప్పదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ వైద్యులకు గుర్తింపు నివ్వాలన్నారు.ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వ లక్ష్యం పూర్తి కావాలంటే గ్రామీణ వైద్యులను ప్రభుత్వపరంగా అందించే వైద్య సేవలలో భాగస్వాములను చేయాలని డిమాండ్ చేశారు.

**మంత్రులు ప్రజాప్రతినిధులు గ్రామీణ వైద్యుల గుర్తింపు కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి**

ప్రస్తుతం ప్రభుత్వంలో భాగస్వాములైన మంత్రులు,ప్రజా ప్రతినిధులు గ్రామీణ వైద్యులకు గుర్తింపు వచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని జిల్లా అధ్యక్షులు పిట్టల కోరారు. ఆర్ఎంపీలు కేవలం ప్రాథమిక వైద్యం మాత్రమే చేస్తున్నారని అలాంటి వారిని స్వేచ్ఛగా గ్రామాలలో వైద్యం చేయించుకోనివ్వాలని ప్రభుత్వ వైద్యాధికారులు క్వాలిఫైడ్ డాక్టర్లకు ఆయన సూచించారు. ఆర్ఎంపీలకు గుర్తింపు ఇవ్వనిచో తెలంగాణ రాష్ట్రంలోని అన్నీ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం చేసి పోరాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు గరిడేపల్లి వెంకటరామయ్య,ఆకారపు రఘు,గణితి సైదులు,శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి సహకారతో వ్యవసాయంలో మంచి ఫలితాలు రానున్నాయి

**– బోనకల్‌లో వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన డిప్యూటీ సీఎం భట్టీ**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



ప్రకృతి సహకారంతో గత ఏడాది వలె ఈ సీజన్ లో కూడా రైతులకు వ్యవసాయం లో మంచి ఫలితాలు సాధిస్తారని మల్లు భట్టి విక్రమార్క ఆశ భావం వ్యక్తం చేశారు. మండలం పర్యటనలో భాగంగా ఆయన సోమవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి సీఎం వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ యూరియా సమస్యపై సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కేంద్రంపై ఒత్తిడి మూలంగా ఈ సమస్య క్రమంగా పరిష్కారం కానున్నదన్నారు. కలెక్టర్లు యూరియా సమస్యపై కొరత తలెత్తకుండా జిల్లాల్లో సమన్వయం చేసుకోవాలని, ప్రభుత్వ ఆదేశాలు పాటించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా డిమాండ్ కు అనుగుణంగా మండలాల వారీగా నిరంతరం సరఫరా చేస్తున్నామని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్లు ప్రధాన ఆసుపత్రులను సందర్శించి హెచ్ఓడి లకు లక్ష్యాలను విధించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ ఆకాంక్షల మేరకు అధికారులు అంకితభావంతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నాం

**–రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డుల పంపిణీ**

**–సన్న బియ్యం దేశంలోనే ఒక రికార్డు**

**–ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**





రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామని ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో సోమవారం మధిర నియోజకవర్గంలోని లబ్దిదారులకు రేషన్ కార్డు లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత పేదలతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి వర్గాలకు కూడా ఇందిరమ్మ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా సన్న బియ్యం కూడా ప్రజా ప్రభుత్వంలో పంపిణీ జరుగుతుందని, సన్న బియ్యం ఇవ్వడం భారతదేశ చరిత్రలో నే ఒక రికార్డు అని అన్నారు. దేశంలోనే ఆహార భద్రత విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలిచిందని తెలిపారు. ఒక్క మధిర నియోజకవర్గంలోనే కొత్తగా 13,767 మంది లబ్ధిదారులకు ఒకేరోజు కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ కాగా పదేళ్లు పరిపాలించిన వారు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలు పెట్టామని తెలిపారు. గృహలక్ష్మి పథకం కింద 51 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని, ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు అందుబాటులోకి వచ్చిందని వివరించారు. ఇటీవల తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతులకు రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సాయం అందించామని, మూడు నెలల వ్యవధిలోనే రుణమాఫీ కింద 21 వేల కోట్లు బ్యాంకులకు చెల్లించామన్నారు. ప్రజా సంక్షేమంతో పాటు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బి శాఖ ద్వారా 20వేల కోట్లతో పనులు





చేపట్టామని తెలిపారు. విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాల తో కూడిన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రవేశ పెడుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, డీఎస్ఓ చందన్ కుమార్, తహశీల్దార్ ఎం రమాదేవి, ఎంపీడీవో ఆర్ రమాదేవి, ఎంఈఓ దామాల పుల్లయ్య, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదల కల సాకారమైంది - లేళ్ల గోపాలరెడ్డి

## -మంత్రులకు,ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపిన యువనేత

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–**

మండల పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మంజూరు చేసి పేదల చిరకాల కల ను సాకారం చేసారని మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు లేళ్ల గోపాలరెడ్డి పేర్కొన్నారు .సోమవారం పడమటి నర్సాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరైన లబ్ధిదారుని భూమి పూజ కార్యక్రమంలో గోపాలరెడ్డి పాల్గొని శంకుస్థాపన చేసారు. అనంతరం ఆయన మాట్లా డుతూ పదేళ్లుగా ఇండ్లు మంజూరు జరగక పేదలు అనేక అవస్థలు పడ్డారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు ఇండ్లను ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టి పేదల ఇండ్లను మంజూరు చేసి వారి కలను సాకారం చేసారని పేర్కొన్నారు. వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మండల పేద ప్రజలను గుర్తించి ఇండ్లను మంజూరు చేసారని,పేదల పక్షపాతిగా ఎమ్మెల్యే నిబద్ధతను చాటారని తెలిపారు. ఒక ప్రజాప్రతినిధిగా వ్యవహరిస్తూ.. నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలో సభ్యుడిలా ప్రజల కష్టాలను తీర్చారని



పేర్కొన్నారు.ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ లకు గోపాలరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెల్లబోయిన మల్లికార్జున్, ముప్పా శ్రీను, వెలగ తిరుపతిరావు, బాదావత్ హరీష్, బొర్రా నరసింహారావు,మొగిలిచర్ల సాయి,బూరం రమేష్,తెల్లబోయిన రామయ్య, ఉగ్గం రామకృష్ణ, ఆళ్ల అన్వేష్,షేక్ పెద్ద సైదులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

## -ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

**కొత్తగూడెం క్రైమ్,సూర్య(మేజర్ న్యూస్)–**



మద్యం సేవించి వాహనం నడిపేటప్పుడు ఒక్క క్షణం మీ కుటుంబాన్ని గుర్తు చేసు కోండి అంటూ కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ ఐ నరేష్ వాహనదారులకు అవ గాహన కల్పిస్తున్నారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఆదివారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వ హించారు. వాహనదారులు మ ద్యం సేవించారా లేదా అని బ్రీత్ అనలైజర్ ల ద్వారా పరీక్షించి మద్యం సేవించి వాహ నాలు నడుపుతున్నట్లు నిర్ధారణ అయినవారికి అవగాహన కల్పిస్తున్నారు. ఇంటి నుంచి బయటికి వచ్చినవారు మరల ఇంటికి వెళ్లేంతవరకు మీ భార్య పిల్లలు మీ కొరకే ఎదురు చూస్తూ ఉంటారని వారి గురించి కూడా ఆలోచించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అతిగా మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ఏదైనా అనుకొని సంఘటనలు జరిగితే మీ కుటుంబం రోడ్డు పాలయ్యే ప్రమాదం ఉందని అన్ని విషయాలను ఆలోచించి మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిలిచిపోయిన దంత వైద్య సేవలు

## -వైద్యులు లేకపోవడంతో అవస్థలు పడుతున్న మండల ప్రజలు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –**

జూలూరుపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దంత వైద్యులు లేక మండల ప్రజలకు వైద్య సేవలు నిలిచిపోయాయి. దంత చికిత్స చేయించుకునేందుకు ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పదుల సంఖ్యలో ప్రజలు వస్తున్నారు. ఆరోగ్య కేంద్రంలోని దంత వైద్య సేవల




విభాగంలో వైద్యుల కుర్చీ ఖాళీగా కనిపిస్తుండటంతో రోగులు సిబ్బందిని వాకబు చేయడం తిరిగి వెళ్లిపోవడం నిత్యం జరుగుతోంది. కొందరు ఆరోగ్య కేంద్రంలో సమాచారం అడుగగా కొంతకాలంగా దంత వైద్య నిపుణులు విధులకు రావడం లేదని, దింతో వైద్య సేవలు నిలిచిపో యాయని సిబ్బంది తెలుపుతున్నారని ప్రజలు అంటున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దంత వైద్య సేవల కొరకు ప్రత్యేక నిపుణులను నియమించారా ?..నియమిస్తే విధులకు రావడం లేదా?.. అనేది తెలియడంలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. జిల్లా వైద్య శాఖ ఉన్నత అధికారులు విధులకు హాజరవని దంత వైద్య నిపుణులపై చర్యలు తీసుకోవాలని, మండల ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాన్ని గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దంత వైద్యులను నియమించి వైద్య సేవలను అందుబాటులోకి తేవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఇల్లందు సిహెచ్పీ నుండి బొగ్గురవాణాను తక్షణమే ప్రారంభించాలి

## – జీఎంకు ఐఎన్టీయూసీ నాయకుల విజ్ఞప్తి

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–**



సింగరేణి ఇల్లందు ఏరియా సిహెచ్పీ నుండి నిలిచిపోయిన బొగ్గురవా ణాను తక్షణమే ప్రారం భింపజేయాలని ఐఎన్టీయూసీ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు జేవీ నేతృత్వంలో యూనియన్ నాయకులతో కలిసి సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలో జీఎం కృష్ణయ్యకు మెమొరాండం అందజేసారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నెలరోజుల నుండి ఇల్లందు ఏరియా సిహెచ్పీ నుండి బొగ్గురవాణా పలుకారణాల వలన నిలిపోయిందని, ఇదే పరిస్థితి మరికొంతకాలం కొనసాగితే బొగ్గు పుట్టిల్లు అయిన ఇల్లందు ఏరియా మనుగడ ప్రశ్నార్ధకం కానుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇల్లందు ప్రాంత సింగరేణి అభివృద్ధి, మనుగడను దృష్టిలో ఉంచుకొని బొగ్గు వినియోగదారుల అవసరాలను గమనంలోకి తీసుకోవాలన్నారు. సిహెచ్పీ నుండి నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసే విధంగా సంబంధిత అధికారులను ఆదేశించి ఇల్లందు సిహెచ్పీ నుంచి నిలిపోయిన బొగ్గురవాణాను తక్షణమే ప్రారంభించాలని ఐఎన్టీయూసీ యూనియన్గా విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యునియన్ నాయకులు శ్రీనివాసరెడ్డి, యాదగిరి, మహబూబ్, మధు, కుమార్సింగ్, మణిరాజు, మహేష్, తోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఉండ్రు శ్యాం బాబుకు ఇంటర్నేషనల్ ప్రెసి డెంటల్ మెడల్ అవార్డ్

## –జిఎస్టి కోఆర్డినేటర్ అవార్డ్

**వైరా సూర్య మేజర్ న్యూస్ః–**



వైరా లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు 2024.25 సంవత్సరానికి గాను జిఎస్టి కోఆర్డినేటర్ లయన్ ఉండ్రు శ్యాం బాబుకు ఆదివారం నల్లగొండలో జరిగిన 24 25 సంవత్సరానికి గాను ప్రజ్ఞ అవార్డు ఫంక్షన్లో అలనాటి గవర్నర్ యారాల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ఇంటర్నేషనల్ ప్రెసి డెంటల్ మెడల్ అవార్డును మరియు జీఎస్టీ కోఆర్డినేటర్ అవార్డును అందుకున్నారు అవార్డు అందుకోవటం పట్ల ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపామురళీకృష్ణ జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్రావు క్లబ్బు ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు క్లబ్బు మహి ళా కోఆర్డినేటర్ మాదినేని సునీత జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి వనమా విశ్వేశ్వరరావు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు గజ్జల కృష్ణమూర్తి తోటకూర శ్రీకాంత్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఉపాధ్యక్షులు రంగా సత్యనారాయణ ఏపూరి రాజారావు పీ ఆర్వో పులి కృష్ణార్జునరావ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు ట్రెజరర్ గద్దె నీరజ జీఎస్టీ కోఆర్డినేటర్స్ కొల్లా%అ% రాంబాబు షేక్ లాల్ అహ్మద్ కన్యధారి హనుమాయమ్మ క్లబ్ సభ్యులు మిట్టపల్లి సత్యంబాబు మాదినేని దుర్గాప్రసాద్ పుప్పాల అనంతరామయ్య నల్లమోతు లక్ష్మీనారాయణ మరికంటి రాంగోపాల్ కట్ల సురేష్ తాటికొండ రాము తదితరులు హర్షం ప్రకటించారు.

# మీసేవ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ముళ్లపాటి సీతారాములు

**వైరా టౌన్(సూర్య న్యూస్):–జులై 21**

ఖమ్మం జిల్లా మీసేవ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడుగా వైరా మున్సిపాలిటీ తొలి మాజీ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములును ఏకీగ్రవంగా ఎన్నుకున్నారు.ఆదివారం ఖమ్మంలో రాష్ట్ర తెలంగాణ మీసేవ ఆపరేటర్ అసోసి యేషన్ కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మీసేవ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బత్తుల జీవన్ ప్రసాద్,జిల్లా ఆపరేటర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షునిగా స్థానం కల్పించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలి యజేశారు. రాష్ట్ర అధ్యక్షులు మీ సేవ ఆపరేటర్లందరూ అభినందనలు తెలిపారు.



# బోనాలు జాతుర వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్ట దంపతులు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



మండల పరిధిలో రుద్రాక్షపల్లి గ్రామం లో సోమవారం బోనాలు ఉత్సవాల్లో సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని నియోజకవర్గ ప్రజలకు సుఖశాంతులతో ఉండాలని వర్షాలు కురిసి మంచి పంటను పండించి ధన ధన్య కొరత లేకుండా చూడాలి ఆ దేవత ను ప్రార్ధిస్తూ గ్రామ మహిళలతో కలిసి బోనం తెచ్చినారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండలం, రుద్రా క్షపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, మండల మరియు గ్రామ నాయకులు,కార్యకర్తలు, మహిళలు ప్రజలు పాల్గొనగలరు.

# గంగవరపుకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు సూర్య న్యూస్ జూలై 21 :** మండల పరిధి ముచ్చవరం గ్రామ మాజీ సర్పంచ్ గంగవరపు వెంకటేశ్వరరావు (శ్రీనివాసరావు) తండ్రి సూర్యనారాయణ సోమవారం ఉదయం 11 గంటలకు మృతి చెందారు విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ముచవరం గ్రామానికి చేరుకుని సూర్యనారాయణకు కడసారి భౌతికకాయం పై పూలమాలలు వేసి కడసారి నివాళి అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు, సండ్ర తోపాటు సీనియర్ మాజీ జడ్పిటిసి సభ్యులు డాక్టర్ లక్కినేని రఘు మాజీ జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, షేక్ కమల్లీ, సోషల్ మీడియా మండల అధ్యక్షులు శీలంశెట్టి కిరణ్ కుమార్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్ రవుఫ్, బానోత్ కృష్ణ, షరాబు వెంకటేశ్వరావు, రామి శెట్టి.కొండలరావు. రావి సూర్యనారాయణ, మాన్సింగ్, పుసులూరి శ్రీను, ఏనుగు.అంజి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బాధిత సీత కుటుంబానికి అండగా ఉంటాం

**-కొంత ఆర్థిక సహాయం అందించిన చిన్ననాటి స్నేహితులు**



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 21 :** మున్సిపాలిటీ పరిధి లో గల కప్పల బంధం రోడ్లో నివాసం ఉంటున్న చేపల సీ త గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తన చిన్ననాటి స్నేహితులు తెలుసుకొని మానవతా దృక్పథంతో మీలో ఒక రిగా మేము అంటూ వైద్య ఖర్చులు నిమిత్తం రూ 12000 రూపాయలను సీతకు అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్న ఘనత కల్లూరు పట్టణంలో చోటు చేసుకుంది చిన్ననాటి మిత్రులను గుర్తుంచుకొని నాకు సహాయం చేసిన నా మిత్రులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సీత వారిని అభినందించారు . ఈ కార్యక్రమంలో సీత ఆమె చిన్ననాటి స్నేహితులు యాకోమియా చింతపల్లి రాంబాబు ఆటో ఆసిఫ్ టైర్ల కొట్టు జావేదు ఆదినారాయణ ఏనుగుల అంజి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ డిప్యూటీ తహశీల్దార్ వీరభద్రం మృతికి సంతాపం



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** స్థానిక మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్గా,డిప్యూటీ తహశీల్దార్ గా పని చేసి పదవీ విరమణ పొందిన జీ.వీరభద్రం మృతి కి పలువురు సంతాపం ను ప్రకటించారు.మండలం లో పని చేసినప్పుడు ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందారు..ఆయన సోమవారం ఆకాల మృతి పట్ల పలువురు సంతాపంను ప్రకటించారు. పలువురు ఖమ్మం లోని ఆయన నివాసంలో మృతదేహం ను సందర్శించి నివాళులు అర్పించారు.నివాళులు అర్పించిన వారిలో సీపీఎం జిల్లా నాయకులు ఏటుకూరి రామారావు, కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ,రావెళ్ల కృష్ణారావు,బచ్చలకూరి నాగరాజు,కడియాల నరేష్,యడవల్లి నాగరాజు,కొమ్మినేని విజయ్ బాబు,పాకనాటి కన్నారెడ్డి,గుండా బ్రహ్మం, చెరుకూరి వీరభద్రం తదితరులు ఉన్నారు.

# సంక్రాంతి కల్లా ఆధునీకీకరణ పనులు పూర్తి చేసి, మార్కెట్ యార్డ్ ను అందుబాటులోకి తేవాలి...

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**-మార్కెట్ యార్డ్ ఆధునికీకరణ పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసిన మంత్రి తుమ్మల**









**ఖమ్మం (సూర్య బ్యూరో):** డిసెంబర్ లోగా మార్కెట్ యార్డ్ ఆధునికీకరణ పనులు పూర్తిచేసి, సంక్రాంతి కల్లా అందుబాటులోకి తేవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రివర్యులు స్థానిక గ్రెయిన్ మార్కెట్ ఆధునికీకరణ పనులను సోమవారం క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఊరి బయట ఉన్న మార్కెట్, ఊరి మధ్యలోకి వచ్చిందని, రఘునాథ పాలెం మండలంలో 100 ఎకరాల్లో నిర్మించాలని తలచానని తెలిపారు. 20 డివిజన్ల ప్రజలు మిర్చి ఘాటు తో ఇబ్బంది పడేవారని,అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న సీఎం ను ఒప్పించి గతంలో అనుమతి పొందా న్నారు. మద్దులపల్లి మార్కెట్ ను కూడ అందుబాటులోకి తెచ్చానని తెలిపారు. ఈ మార్కెట్ ను అంతర్జాతీయ స్థాయిలో మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దాలని మంత్రి అన్నారు. మన మార్కెట్ ను దేశంలోని అన్ని మార్కెట్లు దిక్సూచి గా తీసుకోవాలన్నారు.రైతులకు ఎలాంటి నష్టం జరగొద్దని, అవన్నీ దృష్టిలో పెట్టుకుని డిజైన్ చేశానని తెలిపారు. ఎగిలిటి కంపెనీ నమ్మకమైన కంపెనీ అని, డిసెంబర్ చివరి వరకు గడువు ఇచ్చినట్లు, ఆలోగా పనులన్నీ పూర్తి అవ్వాలన్నారు. సంక్రాంతి పండుగ రోజు రైతులు పంట ఉత్పత్తులు తెచ్చి వ్యాపారం చేసుకునేలా ప్లాన్ చేస్తున్నామన్నారు.ఇతర రాష్ట్రాలు, దేశాల వారీగా వచ్చే వ్యాపారులు ఎగుమతి, దిగుమతి కూడా ఇక్కడే జరిగేట్లు చర్యలు చేపడుతున్నామ న్నారు. పనులపై అధికారులు పకడ్బందీగా పర్యవేక్షణ చేయాలన్నారు. రైతులకు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బంది కలగొద్దని తెలిపారు. పండించిన పంటకు భద్రత కల్పించాలన్నారు.5 నెలల గడువులోగా మోడల్ మార్కెట్ ను అందివ్వాలని మంత్రి తెలిపారు. మార్కెట్ కు వచ్చే భారీ వాహనాల వల్ల రోడ్లకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అందుకుగాను ప్రజల గుడిసెలు తొలగించి, వారికి పునరావాసం కల్పించేందుకు స్థలం చూసి ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ వెంకటేశ్వర రావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాధ్యక్షుడిగా ఏగుపాటి రాంబాబు



**కల్లూరు సూర్య న్యూస్ జూలై 21 :** మండల పరిధి యర్రబోయినపల్లి గ్రామపంచాయతీ నందు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీని సోమవారం ఎన్నుకోవడం జరిగింది 26 మంది సభ్యులతో కూడిన గ్రామ కమిటీలో గ్రామ అధ్యక్షులు గా ఏగుపాటి రాంబాబు ని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఉపాధ్యక్షులుగా బీరవల్లి రవి నేరెళ్ల రాము. ప్రధాన కార్యదర్శిగా నల్లగట్ల సత్యానందం, కొలికపోగు కృష్ణ. కోశాధికారిగా కోట నాగరాజు ను మిగతా 20 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నిక అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నూతన గ్రామ అధ్యక్షుడిగా ఎన్నికైన ఏగుపాటి రాంబాబు మాట్లాడుతూ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నేతల మద్దతుతో గ్రామాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. గ్రామంలో పార్టీ అభివృద్ధికి కీలకమైన అధ్యక్ష పదవికి తనని ఎన్నుకోవడంలో వారికి ఉన్న నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లో వమ్ము చేయనని అన్నారు. తాత ముత్తాతల నుండి తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని ఉందని ఇకపై అదే నమ్మకంతో పార్టీ కోసం పనిచేస్తానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం సీనియర్ నేతల సహకారంతో పనిచేస్తానని తెలిపారు.

# గేదె వద్ద పంచాయతీ... దంపతుల పై దాడి...



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** గేదె గురించి జరిగిన పంచాయతీ కి సంబంధించి...ఓ దంపతుల పై దాడికి పాల్పడిన ఘటన మండలం లో చోటు చేసుకుంది.బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని శంకరగిరితండా కు చెందిన బాణోత్ నాగేశ్వరరావు ఇంట్లోకి వేరే వారి గేదె వస్తుందని...చెప్పటంతో ఇరువర్గాల వారికి పంచాయతీ జరిగింది. అరుపులు,కేకల మధ్య వివాదం తారా స్థాయి కి చేరింది.దీంతో ప్రత్యర్థి వర్గం వారు నాగేశ్వరరావు అతని భార్య పై దాడి చేసి గాయపరిచారు.స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రథమ చికిత్స అనంతరం..స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కాగా తమ దంపతులపై ఇంటి పై దాడి చేసి గాయపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు విలేకర్ల వద్ద వాపోయారు.

# వృద్ధులు వితంతువులు వికలాంగుల తరపున మరో యుద్ధాని మొదలు పెట్టిన మందకృష్ణ మాదిగ

**– జూలై 24న దివ్యాంగుల మహాగర్జన**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**





వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచాలి, వృద్ధులు వితంతువులకు 4000/- పెంచాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి. ఎమ్మార్పీఎస్ డిమాండ్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండల పరిధి లోని గ్రామంలో వృద్ధులు,వితంతువులు,వికలాంగులు, ఒంటరి మహిళల తో, సోమవారం బీరోలు, బచ్చోడు, జూపెడ, కాకంవాయి,సోలిపురం, పైనంపల్లి, హోల్ తండా, రాజారం, హస్నాబాద్, మేడిద పల్లి, సుబ్లేడు, మాదిరిపురం, బోడియ తండా, ఇస్లావత్ తండా,, గ్రామాలలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవింద సురేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతిరాల నాగభూషణం మాదిగ (Vhps మహిళ అధ్యక్షు రాలు భారతి, భయ్యా ఎల్లయ్య, ఎస్ డి సైదాబీ ఏనుగంటి శైలజ, ఐతరాజు లక్ష్మి) పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం దివ్యాంగుల పెన్షన్ రూ. 6 వేలు, ఆసరా పెన్షన్ రూ.4 వేలు, తీవ్ర వైకల్యం గల వారికి రూ. 15 వేలు ఇవ్వాలని రేవంత్ సర్కార్ పింఛన్లు పెంచుతామని మాట తప్పింది పింఛన్ల పెంపు మరో పోరాటానికి సిద్ధం కావాలి అన్నారు. ఈనెల 24 న గురువారం మందకృష్ణ మాదిగ వికలాంగుల తరపున పోరాటం చేయడానికి ఖమ్మం వస్తున్నారు కావున వృద్ధులు, వితంతులు,వికలాంగులు, ఒంటరి మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయండి : పువ్వాడ

**–పువ్వాడను కలిసిన సిపిఐ నూతన నాయకత్వం**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్:**



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సిపిఐసీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు సూచించారు. ప్రజా సంబంధాలను మరింత మెరుగుపర్చుకోవడం ద్వారా పార్టీ బలపడుతుందని ఆయన తెలిపారు. పార్టీ 23వ మహాసభలో కార్యదర్శిగా ఎన్నికైన దండి సురేష్, సహాయ కార్యదర్శిగా ఎన్నికైన –జమ్ముల జితేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు నేతృత్వంలో సోమవారం పువ్వాడను తన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా పువ్వాడ మహాసభలు జరిగిన తీరు, చర్చలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. తనను కలిసిన నూతన నాయకత్వంతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పార్టీ పునర్ వైభవానికి కృషి చేయాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టులకు అనుకూల పవనాలు ఉన్నాయని కమ్యూనిస్టుల అవసరాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని పువ్వాడ తెలిపారు. పాలక వర్గాలు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం భారత కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో –పోరాట కార్యాచరణ రూపొందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, పుచ్చకాయల కమలాకర్, మేకల శ్రీనివాసరావు, రవీంద్రబాబు, యానాలి సాంబశివరెడ్డి, కౌన్సిల్ సభ్యులు నూనె శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా దండు ఆదినారాయణ ఏకగ్రీవ ఎన్నిక

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా దండు నారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు . సిపిఐ 23వ మహాసభలు మధిరలో 19 20 తేదీల్లో పోటు ప్రసాద్ నగర్ లో నిర్వహించడం జరిగిందని ఈ మహాసభల్లో 95 మంది కౌన్సిల్ సభ్యులు 29 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు సత్తుపల్లి నుండి దండు ఆదినారాయణ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకున్నట్లు దండి సురేష్ తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం ప్రాంతంలో పార్టీ విస్తరణ కోసం ప్రజా సంఘాల నిర్మాణం కోసం అనేక ఉద్యమాలు పోరాటం నిర్వహించిన నేపథ్యంలో దండు ఆదినారాయణ ఎన్నుకున్నట్లు అని తెలిపారు జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ పార్టీ తనకిచ్చిన బాధ్యతను పార్టీ అభివృద్ధి కోసం ప్రజా సంఘాల నిర్మాణం కోసం సత్తుపల్లి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అవకాశం కల్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కోణంనేని సాంబశివరావు కి జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావు కి జిల్లా కార్యదర్శి దండి సురేష్ కి జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డికి సింగ్ నరసింహారావు కి కృతజ్ఞతలు తెలిపారు.

## సీపీఐ జిల్లా సమితి సభ్యులుగా మండల నేతలు

**సింగరేణి సూర్య మేజర్**



సింగరేణి(కారేపల్లి ఊ20)సీపీఐ జిల్లా సమితి సభ్యులుగా కారేపల్లి మండలానికి చెందిన ఇద్దరి నేతలకు చోటు లభించింది. ఈనెల 19,21) తేదిలలో మధిరలో జరిగిన జిల్లా మహాసభలలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో మండలానికి చెందిన మండల అధ్యక్షులు మాధారం కు చెందిన పాపినేని సత్యనారాయణ తో పాటు బాజుమల్లాయిగూడెం కు చెందిన ఉంగరాల సుధాకర్ లు జిల్లా సమితిలో చోటు సాధించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా చైతన్యంతోనే ప్రజా సమస్యల పరిష్కారం లభిస్తుందని ఆ దిశగా ప్రజలను నడిపించనున్నట్లు తెలిపారు. కారేపల్లి మండలంలో వనరులు ఉన్న ఆశించిన అభివృద్ధికి సాధించలేదన్నారు. దీనిపై సమగ్రంగా అధ్యయనం చేసి సీపీఐ శాసనపక్షనేత కూనంనేని సాంబశివరావు ద్వారా ప్రభుత్వ దృష్టికి తేనున్నట్లు తెలిపారు.

## వెంకటసాయినగర్‌లో ఘనంగా బోనాలు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై 21) సింగరేణి మండలం హలో వెంకటసాయినగర్‌లో కాలనీ వాసులు సోమవారం బోనాల పండుగను జరుపుకున్నారు. కాలనీలోని మహిళలు బోనాలతో ఊరేగింపుగా కాలనీలోనూతనంగా ఏర్పాటు చేసిన గ్రామదేవతలు ముత్యాలమ్మ, బొడ్రాయిల వద్దరు చేరుకున్నారు. గ్రామదేవతలకు అభిషేకాలు నిర్వహించి బోనాలను సమర్పించారు. బోనాల కార్యక్రమంలో కాలనీలో సందడి నెలకొంది. ఈకార్యక్రమంలో చందవతు లక్ష్మణ్, రాంబాబు, కర్ణ, శంకర్, నాగేశ్వరరావు, లక్ష్మణ్, నాగేష్, సర్వన్, ఈశ్వర్, తారాచంద్, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు ఉప ముఖ్యమంత్రి 'భట్టి' శంకుస్థాపనలు

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



మండలంలోని చిరునోముల, రావినూతల గ్రామాల్లో ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన అంతర్గత రహదారులకు సోమవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. గ్రామాల్లోని ప్రజలు పలు సమస్యలపై అయనకు వినతి పత్రాలు అందించారు. గ్రామాల్లోని అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా మార్చేందుకు ప్రజా ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, బీపీ నాయక్, అనుమోలు వెంకటేష్, తమ్మారపు బ్రహ్మయ్య, వట్టికొండ రామకృష్ణ, నల్లమోతు సత్యనారాయణ, భూక్య భద్రు నాయక్, గూడా నరసయ్య శాస్త్రి, ములకారపు రవి హేమూన్, తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కర్మకు హాజరైన సీనియర్ మాజీ జడ్ పీ టీ సీ సభ్యులు డాక్టర్ లక్కినేని

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 21 :**



పట్టణంలో కప్పల బంధం రోడ్లో గల మాచర్ల కృష్ణ దశ దిన కర్మలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్ పీ టీ సీ సభ్యులు డాక్టర్ లక్కినేని రఘు మాచర్ల కృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు కొంత ఆర్థిక సహాయాన్ని రూ 5000 రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల పార్టీ నాయకులు బానోత్ కృష్ణ బత్తుల రామారావు ఇల్లూరి వెంకటేశ్వరరావు బాల మురళి బిఆర్ఎస్ పార్టీ ప్రచార కమిటీ కార్యదర్శి ఏనుగుల అంజి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నార.

## నేడు మరణించిన వారి కుటుంబాలను పరామర్శించనున్న

**–రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్**

**–తుంబూరు దయాకర్ రెడ్డి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని ఇటీవల వివిధ గ్రామాల్లో మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం పలు గ్రామాల్లో పర్యటించనున్నట్లు నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ కమిటీల చైర్మన్లు ,డైరెక్టర్లు ,మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపీపీలు,మాజీ ఎంపీటీసీలు, వివిధ మాజీ సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల తెలియజేశారు.

## 15 మంది మైనింగ్ అధికారుల బదిలీ




**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం సింగరేణిలో 15 మంది మైనింగ్ అధికారులను బదిలీ చేస్తూ కార్పొరేట్ ఈఈ సెల్ హెచ్ ఓ డి ఎ.జె.మురళీధర్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. వారిలో ఎనిమిది మంది డిప్యూటీ జీఎం స్థాయి అధికారులు, ఒకరు సూపరింటెండెంట్ ఆఫ్ మైన్స్ ఇంజినీర్, ఇద్దరు అడిషినల్ మేనేజర్లు, ఒక ఎస్ఈ, ముగ్గురు డిప్యూటీ ఎస్ఈ స్థాయి అధికారులు ఉన్నారు. వీరంతా ఈనెల 31వ తేదీలోగా కేటాయించిన ఏరియాల్లో విధుల్లో చేరాలని సూచించారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు పెంచాలి



### జీవోను 282 రద్దు చేయాలి

### సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ఆందోళనకు సిద్ధమవుతున్న జేఏసీ

### సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం కొత్తగూడెం బ్రాంచ్ ఉపాధ్యక్షులు భూక్య రమేష్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని, అనేక సంవత్సరాల నుండి సింగరేణి లాభాల బాటలలో, అభివృద్ధి లో భాగస్వామ్యం వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల న్యాయం చేయాలని వారికి జీతాలను వెంటనే పెంచి చిరకాల ఆకాంక్షను తీర్చాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు కొత్తగూడెం బ్రాంచ్ ఉపాధ్యక్షులు భూక్య రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల వద్ద కార్మికులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎప్పటికప్పుడు కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో ఆటలాడుకుంటూ, వారి ఆశలతో ,అస్తిత్వంతో ఆటలాడుకోవడం సరైనది కాదన్నారు. కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచుతామని మాట తప్పిన రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరంతరం సింగరేణి లాభాల లోనే ఉంటుందని అటువంటి లాభాల దిశగా నడుస్తున్న సింగరేణి అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు వర్కర్ల జీతాలు వెంటనే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం పెంచుతామని పత్రికా ప్రకటనలకు, మీడియా ముందు చెబుతున్నారే తప్ప ఆచరణలో మాత్రం మొండి చేయి చూపిస్తున్నారని వారు విమర్శించారు .ఇటువంటి పద్ధతులు మానుకోవాలని భవిష్యత్తులో కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీగా జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి కార్యాచరణను రూపొందిస్తున్నామని ఆయన కార్మికులకు తెలిపారు . ఈ పోరాటంలో కార్మికులు ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు గుగులోత్ సక్రం, మాతంగి రాజేష్ ,భాస్కర్ ,రాణి ,సంజీవ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ చట్టం 2023ను సవరించాలి






### షరతులను తొలగించి మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి

### మహిళా చట్టాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టడానికి కఠినమైన చట్టాలు రూపొందించాలి

### మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న లక్ష్మీ కుమారి

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ చట్టం 2023ను సవరించాలినీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న లక్ష్మి కుమారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక చండ్ర రాజేశ్వరరావు భవన్ లో పాల్వంచ మండల, పట్టణ భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు) 5వ మహాసభ జరిగింది. తొలుత మహాసభ ప్రారంభ సూచికగా జిల్లా అధ్యక్షురాలు కమటం చంద్రకళ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మి కుమారి మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లును చట్టం చేయడంలో క్షమించరాన్ని జాప్యం చేసిన కేంద్ర పాలకులకు వ్యతిరేకంగా భారత జాతీయ మహిళా సమాఖ్య 2021 వ సంవత్సరం సుప్రీం కోర్టులో కేసు వేయడం జరిగిందినీ, కోర్టుకు సమాధానం చెప్పడానికి పాలకులకు రెండు సంవత్సరాలు పట్టిందినీ విమర్శించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ అమలు చేయాలంటే చట్టంలో రెండు షరతులు కేంద్ర ప్రభుత్వం విధించింది ఒకటి జనగణన రెండు నియోజకవర్గల పునర్వి భజన చేసిన తరవాత టెర్మిషన్ చట్టం అమలు చేస్తామని చెప్పిందినీ, కానీ ఈ అంశాలకు చట్టానికి సంబంధం ఏమిటినీ ప్రశ్నించారు. తక్షణమే షరతులు లేకుండా మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమలు చేయకపోతే మహిళా లోకం తిరుగుబాటు తప్పదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రపంచ దేశాల్లో ఆనాడు మహిళల పరిస్థితులు ఎంతో దయనీయంగా ఉన్న పరిస్థితుల్లో మహిళా హక్కులకై, ఎనిమిది గంటల పని దినాలకై, ఓటు హక్కుకై, పని ప్రదేశాలలో మౌలిక సదుపాయాలకోసం, కనీస వేతనాల కోసం ఆనాడు మహిళా నాయకురాలు క్లారా జెట్ కిన్, రోజా లగ్జం బర్గ్, అలెగ్జాండ్రా కొల్లంతాయ్, కృప స్కయా లాంటి 50 దేశాల కమ్యూనిస్టు నాయకురాళ్లు ఎన్నో త్యాగాలు చేసి మహిళా హక్కుల సాధించారన్నారు. ఇప్పటికీ మహిళలు రెండవ తరగతి పౌరురాలుగా మన దేశంలో ఉనారుని, మహిళా సాధికారత అని చెప్తున్నటువంటి ప్రభుత్వాలు మహిళలకి బడ్జెట్లో నిధులు కేటాయింపుల్లో వివక్ష చూపడం జరుగుతు%శీ%దని విమర్శించారు. 33% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి దాన్ని 2026 అమలు చేస్తావని మాయమాటలు చెబుతున్నటువంటి దుర్మార్గ కేంద్ర ప్రభుత్వ విధానాల్ని ఎండగట్టాలని అన్నారు. మణిపూర్ లాంటి ఘటనలు మహిళలపైన హింస, అత్యాచారాలు, హత్యలు నేపథ్యంగా పరిపాలన కొనసాగుతా ఉందన్నారు, మనుధర్మ భావజాలాన్ని ప్రచారం చేస్తున్నటువంటి ప్రభుత్వాల నీడలో మహిళలకు రక్షణ లేదని సోషలిజం సాధించినప్పుడే నిజమైన మహిళా విముక్తి కలుగుతుందన్నారు. శ్రామిక మహిళలుకి చాలీచాలని వేతనాలతో గౌరవ వేతనాల పేరుతో శ్రమదోపిడికి గురవుతున్నారని, శ్రామిక మహిళలకి కనీస వేతనాలు రూ 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లోని పేద మహిళలు ఉపాధి పనుల కోసం వందల మైళ్ళు వలస వెళ్లి పని చేసుకోవాల్సిన దౌర్భాగ్యం పరిస్థితి నేటికి కొనసాగుతుందని ఉపాధి పని చేస్తున్నటువంటి పేదలకు వేతనాలు సరిగా అమలు కాని పరిస్థితి కనీసం రోజుకు రూ 100 లు కూడా గిట్టని పరిస్థితిలు ఉన్నాయని, మహిళలకి ఆత్మగౌరవం, సమాన పనికి సమాన వేతనం, వివక్ష లేని సమాజం రావాలంటే మహిళలందరూ ఐక్యంగా పోరాడితే తప్ప సాధించలేమని అన్నారు. శ్రామిక మహిళలు, పేద, మధ్యతరగతి మహిళలు ఐక్యంగా మహిళా హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య. జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ వీసంశెట్టి పద్మజ జిల్లా సహాయ కార్యదర్శి మామిడాల ధనలక్ష్మి మండల పట్టణ మహిళా సంఘం నాయకురాలు గాలి పద్మ, చర్ప లక్ష్మి వాడే లక్ష్మి, కోరం స్వర్ణలత, ధరమ్ సోత్ అరుణ వగ్గేల పద్మ, దాసరి లక్ష్మి కుమారి, శివ పార్వతి, కమటం ఈశ్వరమ్మ, గడల తిరుపతమ్మ, మాలోత్ పద్మ, తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడెం ఏరియాలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు ప్రాతినిధ్య సంఘం సభ్యులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు సోమవారం వేరు వేరుగా నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం స్ట్రక్చర్ కమిటీ సభ్యులు అందజేసిన డిమాండ్లను జిఎం కమిటీ సమావేశంలో హాజరైనటువంటి సంబంధిత అధికారులతో చర్చించి వారి డిమాండ్ల అమలుకు సాధ్య సాధ్యలను పరిశీలించి ఏరియా పరిధిలో పరిష్కరించదగిన డిమాండ్లను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఏఐటీయూసీ తో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ లో కొత్తగూడెం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, సత్తుపల్లి ఏరియా ప్రతినిధి సముద్రాల సుధాకర్, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ ఉమాయిన్ పాల్గొన్నారు ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీ నందు వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి. నాగరాజు, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ జి. సీత రామరాజు పాల్గొన్నారు. యాజమాన్య ప్రతినిధులుగా ఎస్ఓటు జిఎం జివి.కోటిరెడ్డి, డిజిఎం(పర్సనల్) జి.వి. మోహన్ రావు, జీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీ రమేష్, జెవిఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వీ.నరసింహారావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహన్, డిజిఎం (ఈ, ఎం) ఏరియా వర్క్ షాప్ టి శ్రీకాంత్, ఏరియా స్టోర్స్ ఇంచార్జ్ లక్షణమూర్తి, ఇంచార్జ్ ఆర్.సి. హెచ్.పి ఎస్.కే.కరీముల్లా, డివైఎస్ఈ(సివిల్) అచ్యుతరామయ్య, మెడికల్ సూపర్డెంట్ ఎం.పరశురాములు, ఏరియా స్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా, డివైపిఎం (పర్సనల్) గోవర్ధన హరీష్, సీనియర్ పిఓలు కె. దేవదాస్, అధికారులు డి కావ్య, కే.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 22, జూలై, 2025

# సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వెంకన్న బాధ్యతల స్వీకరణ



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్)గా బి.వెంకన్న సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 2010 భారతీయ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (ఐఆర్టీఎస్)కు చెందిన ఆయనను మూడేళ్ల పాటు సింగరేణికి డిప్యూటేషన్పై పంపించే ప్రతిపాదనకు క్యాబినెట్ అపాయింట్మెంట్స్ కమిటీ ఇటీవలే ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో ఆయన సింగరేణి భవన్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్‌ను కలిశారు.ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ప్రతీ ఏటా సుమారు 700 లక్షల బొగ్గు రవాణా జరుగుతూ ఉంటుందని దీనిలో అధిక భాగం రైలు మార్గం ద్వారా పలు రాష్ట్రాల విద్యుత్ కేంద్రాలకు సరఫరా అవుతుందని, ఈ నేపథ్యంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కంపెనీ లక్ష్యాలను సాధిస్తూ సంస్థ ప్రగతిలో భాగస్వాములు కావాలన్నారు. సింగరేణి సంస్థలో పనిచేయటం ఒక అదృష్టంగా భావిస్తున్నానని, నిర్దిష్ట లక్ష్యాల మేరకు బొగ్గు రవాణా జరపడంలో శక్తి మేర కృషి చేస్తానని బి.వెంకన్న తెలియజేశారు.

# కురుస్తున్నవర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లాలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. వరద ముప్పు ఉండే ప్రాంతాల్లో ముందస్తుగా అవసరమైనంత మేరకు ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా తక్షణమే స్పందించేలా యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.వర్షాలు పెరగడంతో సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున, ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృతంగా మెలకాల కార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు నిర్వహించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. నీటి నిల్వలు ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఆ ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు తవ్వి దోమల వ్యాప్తి నివారించాలని సూచించారు.యూరియా వంటి కీలక ఎరువుల సరఫరా విషయంలో రైతులలో ఆందోళన కలగకుండా ఉండేందుకు ప్రతి ఎరువుల దుకాణం ముందు అందుబాటులో ఉన్న స్టాక్ వివరాలను ప్రదర్శించేలా స్టాక్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో తగినంత యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమైతే డిమాండ్‌కు అనుగుణంగా మరింత స్టాక్ కూడా సమకూర్చేందుకు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచిచారు.